ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY


అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం
స్త్రీ వారికి కూడా అవకాశం
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

గురువారం 05 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 276
Thursday 05 February 2026 | Vol.No 27 Issue No .276
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

# రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ మిర్యాలగూడ

- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుకు విజయ సూచిక
- మా ప్రభుత్వ కార్యక్రమాలను చూసి ఈ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలి
- 3 కోట్ల10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నాం.
- సన్న బియ్యం తింటున్న వారంతా కాంగ్రెస్ కు ఓటెయ్యాలి
- బిఆర్ఎస్ ఇచ్చిన దొడ్డు బియ్యం బర్రెలకు దానగా పెట్టారు
- సీఎం రేవంత్ రెడ్డి




ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 04,(విజన్ ఆంధ్ర)

రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ మిర్యాలగూడ అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం మిర్యాలగూడ లోని గూడూరులో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుకు విజయసూచిక గా వేలాది మంది తరలివచ్చారన్నారు.సభలో ఆడబిడ్డలు ఉత్సాహంగా చూస్తే చూస్తే మున్సిపల్ ఎన్నికల్లో ఎదురులేదని విశ్వాసం వ్యక్తం చేశారు. మా ప్రభుత్వం గిరిజనులు,పేదలు, ఆదివాసీలు,నిరుద్యోగులు, మహిళలు,మైనార్టీల కోసం అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. మా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని కోరారు.తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షలాది మందికి రేషన్ కార్డులు ఇచ్చాం.3 కోట్ల10 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం బర్రెలకు ధానాగా వేశారని పేర్కొన్నారు.పేదవారు కడుపునిండా బుక్కెడు బువ్వ తినలేదని ఆవేదన చెందారు. మా ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం పేదలకు అందుతున్నాయన్నారు. సన్న బియ్యం వండుకుని



తింటున్న వారందరు కాంగ్రెస్ కు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటికి 2 వందల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం, వ్యవసాయానికి ఉచిత



విద్యుత్, ఇళ్లలో విద్యుత్ వెలుగులతో మీ కళ్లలో సంతోషం చూస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. గతంలో ఆ నాటి సీఎం వరి వేసుకుంటే ఉరే అన్నాడు, మా ప్రభుత్వం వచ్చాక సన్న వడ్లు పండిస్తే రూ.5 వందలు బోనస్ ఇస్తున్నాం.బోనస్ తీసుకుంటున్నది అత్యధిక లబ్దిదారులు మిర్యాలగూడాలోనే ఉన్నారని తెలిపారు.రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు రూ.6 వేల ఇస్తున్నాం,9 రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతులకు ఇచ్చామన్నారు.మున్సిపల ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందజేస్తాం అన్నారు. రైతు భరోసా రూ.9 వేల కోట్ల విడుదల చేస్తామన్నారు.రైతుల కొరకు ఇప్పటి వరకు మా ప్రభుత్వం లక్షా10 వేల కోట్లు ఖర్చు చేసిందని

మిగతా 2లో..

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ



ఖమ్మం,ఫిబ్రవరి 4 : తెలంగాణ లో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఇప్పటికే 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేయగా, రెండో జాబితా పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్నిపల్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. త్వరలో రెండో విడత లబ్దిదారుల జాబితా విడుదల చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన వారందరికీ ఈ విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని అన్నారు. ‡ాజకీయాలను పక్కనపెట్టి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం

మిగతా 2లో..

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఫిబ్రవరి 4 : తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని

మిగతా 2లో..

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్




మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు

మిగతా 2లో..

# పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

- తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు



హైదరాబాద్,ఫిబ్రవరి 4 : పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్

మిగతా 2లో..

# స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

- కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం



హైదరాబాద్,ఫిబ్రవరి 4 :ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి

మిగతా 2లో..

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

- పార్టీ మారిన దాఖలాలు లేవన్న స్పీకర్
- స్పీకర్ తీర్పును స్వాగతించిన సంజయ్
- తాను బిఆర్ఎస్ ఎమ్మెల్యేగానే ఉన్నాని వెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి 4 : జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలంగాణ అసెంబ్లీ

మిగతా 2లో..

# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

- ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రి బండి సంజయ్
- పోలీసులు నిష్పక్షపాతంగా ఉండాలని హితవు



వేములవాడ,ఫిబ్రవరి 4 : వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

మిగతా 2లో..

# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సిఎం జగన్



గుంటూరు,ఫిబ్రవరి 4 : సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం

మిగతా 2లో..

# ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

- నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం
- కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి4 : పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి

మిగతా 2లో..

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు‘ అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు

ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్ చిట్

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చారు. సంజయ్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఆయన్ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే పరిగణిస్తున్నామని స్పీకర్ తీర్పు ఇచ్చారు. దీనికి సంబంధించిన గెజిట్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. సంజయ్‌పై అనర్హత కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. ఇక, పార్టీ ఫిరాయిపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న పది మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. సంజయ్ సహా ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లను కొట్టివేసిన స్పీకర్.. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై దాఖలైన పిటిషన్ల విచారణను ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. తాజాగా జగిత్యాల ఎమ్మెల్యేకు కూడా క్లిన్ చిట్ ఇచ్చేశారు స్పీకర్. స్పీకర్ ఇచ్చిన తీర్పుపై జగిత్యాల ఎమ్మెల్యే స్పందిస్తూ... ’ నేను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేనే. బీఆర్ఎస్ పార్టీలోనే గెలిచా. బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చా. అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ బిల్లులు ప్రవేశపెట్టి, విప్ జారీ చేస్తే నేను మద్దతు ఇస్తా. నేనెప్పుడూ బీఆర్ఎస్ పార్టీని, అధిష్టానాన్ని విమర్శించలేదు. స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం నాకు దూరంగా ఉంది. నాది ఎలక్షన్ కోసం కాదు.. అభివృద్ధి కోసం ఆరాటం. జగిత్యాల అభివృద్ధి కోసం సీఎం, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నా’ అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. నా జీతం నుంచి నెలకు రూ. 5 వేలు బీఆర్ఎస్ పార్టీకి కట్ అవుతున్నాయి. నేను బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే అని అఫిడవిట్ ఇచ్చానని సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తూ బీఆర్ఎస్‌లోనే ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం హాస్యాస్పదమని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యానించారు. కడియం నీతులు చెప్పడం ఆపు. నువ్వు కాంగ్రెస్‌లో చేరావని స్పీకర్ ముందు అంగీకరించు. ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాలయాపన చేసి అనర్హత నుంచి కాపాడే ప్రయత్నం చేస్తున్నారు. ఆధారాలు లేవని ఎనిమిది మందికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇచ్చారు‘ అని వివేకానంద తెలిపారు.

## వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమిషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

## అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఖాళీ స్థలం ఉండి ఇల్లు నిర్మించే పేదలకు ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోంది. మొత్తం 4 విడతల్లో లబ్దిదారుల ఖాతాల్లో ఆ మొత్తం నిధులు జమ చేస్తున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పేదలు ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టారు. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణాలు సైతం పూర్తయ్యాయి.

## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై ప్రధాని మోదీ మాట్లాడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

## సంజయ్ ఇకనైనా బుద్ధిగా ఉండు

### - కాంగ్రెస్ రాజకీయాలను వదులుకో

### - ఎమ్మెల్యేకు జీవన్ రెడ్డి చురకలు

జగిత్యాల,ఫిబ్రవరి 4 : స్పీకర్ తీర్పుతో అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఇక కాంగ్రెస్ జోలికి రాకుంటే మంచిదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు జీవన్ రెడ్డి వెల్లడించారు. బుధవారం నాడు జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. 'ఎమ్మెల్యే సంజయ్ అనర్హత పిటిషన్‌పై శాసనసభ స్పీకర్ ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నా. బీఆర్ఎస్ పార్టీలో ఉన్నా అని సంజయ్ చెప్పడాన్ని స్వాగతిస్తున్నా. సంజయ్ నీకు దొంగ బుద్ది ఎందుకు?. స్పీకర్ తీర్పుతో పద్ధతిగా ఉండు. నా కాంగ్రెస్ పార్టీలో చిచ్చుపెట్టకు. నీ బీఆర్ఎస్ పార్టీలో నువ్వు కరెక్ట్‌గా ఉండు. నా పార్టీ అంతర్గత విషయాల్లో ఎందుకు వేలు పెడుతున్నావు?. అభివృద్ధి అంటే పక్కింట్లోకి కన్ను వేయడమా?. గడిచిన రెండు ఏళ్లలో సీఎం రేవంత్‌తో ఉండి నువ్వు చేసిన అభివృద్ధి ఏంటీ చెప్పు.. సంజయ్?' అని మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రశ్నించారు. మరోవైపు ఏడాదిన్నర కాలంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మధ్య విభేదాలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన సంజయ్‌కు పార్టీలో ప్రాధాన్యం ఇవ్వడంపై జీవన్ రెడ్డి గతంలోనూ ఘాటుగా విమర్శించారు. తాజాగా మున్సిపల్ ఎన్నికల వేళ టికెట్ల అంశంతో ఆ విభేదాలు మరింత ముదిరినట్టు తెలుస్తోంది. జగిత్యాల మున్సిపాలిటీలో మొత్తం 50 వార్డులు ఉండగా.. 29 టికెట్లు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్గానికి, 21 టికెట్లు జీవన్ రెడ్డి వర్గానికి పార్టీ అధిష్ఠానం కేటాయించినట్లు సమాచారం. ఈ అంశం జీవన్ రెడ్డి వర్గంలో మరింత అసంతృప్తిని పెంచిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రైస్ బౌల్ ఆఫ్ తెలంగాణ మిర్యాలగూడ

పేర్కొన్నారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచితప్రయాణం కల్పించాం.కోట్లాది మంది ఆడ బిడ్డలు అమ్మగారి ఇంటికైనా, అమ్మవారి గుడి కైనా ఉచితంగా వెళు న్నారన్నారు.ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేసిన మహిళలు కాంగ్రెస్ కు ఓటేస్తే బీజేపీ,బీఆర్ఎస్ కు వాళ్లకు డిపాజిట్లు రావని చెప్పారు. బీఆర్ఎస్,బీజేపీ తరుపున పోటీ చేస్తున్న మహిళా అభ్యర్థులకు కూడా ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం.బీఆర్ఎస్ నాయకులకు కూడా సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్నాం.ఎక్కడా వివక్ష చూపలేదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల పిల్లలు కూడా యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్లో చదువు కోవచ్చన్నారు.రాష్ట్రంలో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, వైఎస్ఆర్ హయాంలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించామని గుర్తు చేశారు.డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టిస్తామని కేసీఆర్ ఆనాడు ఊరించాడు తప్ప, కట్టించలేదని ఎద్దేవా చేశారు. పదేళ్లు సీఎంగా ఉండి ఫామ్ హౌస్,ప్రగతి భవన్ కట్టుకున్నాడనీ స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. దళారులు,దగా లేకుండా నేరు గా లబ్దిదారుల ఎకౌంట్ లోనే డబ్బులు వేస్తున్నామని వెలి బుచ్చారు.ప్రతి ఎమ్మెల్యే,మాకు మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతున్నారని తెలియజేశారు.వచ్చే బడ్జెట్ లో కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయబోతున్నామని స్పష్టం చేశారు.నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ ప్రాంతం,ఈ సమస్యకు పరిష్కారం గతంలో దొరకలేదని, నల్గొండ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ పార్టీ కట్టినవేనని గుర్తు చేశారు.ఎస్ ఎల్ బీసీ 30 కిలో మీటర్ల టన్నెల్ ను గత కాంగ్రెస్ ప్రభుత్వం తొవ్విందన్నారు. నల్గొండ జిల్లాపై కోపం,విషంతో ఎస్ ఎల్ బీసీ ని పూర్తి చేయలేదని విమర్శించారు.ఎస్ ఎల్ బీసీ ని రెండేళ్లలో పూర్తి చేసి నల్లగొండ జిల్లాను సత్యశ్యామలం చేస్తామని పేర్కొన్నారు.ఎస్ ఎల్ బీసీలో 8 మంది చనిపోతే మామ, అల్లుడు,బామ్మర్థి సంతోష పడ్డారు.కడుపులో విషం పెట్టుకున్నవాళ్ళు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అడగడం సిగ్గుచేటు అన్నారు.గంగిరెద్దుల్లా గా ఇంటి ముందుకు పోతారని కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలను కోరారు.గంజికి గతి లేని వాళ్లు బెంజ్ కార్లు కొన్నారని,అదంతా మందిని ముంచినదేని చెప్పారు.నల్గొండ జిల్లా ప్రజలు కాంగ్రెస్ కు అండగా నిలబడాలని,రెండేళ్లో 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం.రైతు రుణమాఫీ చేశాం.రైతు భరోసా ఇచ్చాం..నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.1000 బస్సులకు మహిళలను యజమానులను చేసిన ఘనత మా ప్రభుత్వానిదేనని చెప్పారు. మహిళా సంఘాలతో పెట్రోల్ బంకులు పెట్టించాం.రూ.25 వేల కోట్లను సున్నా వడ్డీకి మహిళా సంఘాలకు అందజేసినట్లు పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అయిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి తెలంగాణను దోచుకున్నారు. పెళ్లాం మొగుడు మాట్లాడుకుంటే ఫోన్లు విన్నరు.జర్నలిస్టులను, సినిమా తారలను,జడ్జీలను, ఎవరిని వదలకుండా ఫోన్లు విని రాక్షసానందం పొందారని తెలియజేశారు.అన్నం తినే వాల్లు ఎవరరైనా పెళ్లాం మొగుడు మాట్లాడుకుంటే వింటారా.. అని ప్రశ్నించారు. కొంత మంది జాతిపితను విచారిస్తారా అని అడుగుతున్నారు,ఎవరికి రా నువ్వు జాతి పితవు,నీ జాతికి నువ్వు పిత కావొచ్చు,మాకు కాదన్నారు.పెళ్లాం మొగుడు జోలి విన్న సన్నాసి నువ్వు జాతిపితవా.. అన్నారు.కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావును మొఖాలకు ముసుగు తొడిగి విచారణకు పోలీసులు తీసుకొస్తే బాగుండేదని చెప్పారు. జాతిపిత అయితే మీ ఆస్తులను తెలంగాణ ప్రజలకు ఇస్తారా..? కేటీఆర్ జన్వాడ ఫామ్ హౌస్ , కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్ హౌస్ , హరీష్ రావు మోయినా బాద్ ఫామ్ హౌస్,టీవీలు,పేపర్లు,వేల కోట్లు తెలంగాణ ప్రజలకు ఇస్తారాఅని అన్నారు.సీఎం, మంత్రి,ఎమ్మెల్యే అన్ని పదవులు మీరే తీసుకున్నారు.తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు చిన్న పదవి కూడా ఇవ్వలేదనీ పేర్కొన్నారు.తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకరే జాతి పిత అవుతడు చెప్పారు.ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ మొత్తం పోయినా,తెలంగాణ ప్రజల ఆకాంక్షను నేరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుందన్నారు.సన్నాసి,దొంగ నువ్వెలా జాతి పిత అవుతావు,తెలంగాణ ప్రజలకు మీరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భాస్కర్ రావు మిర్యాలగూడా లో కాంగ్రెస్ కార్యకర్తలు గెలిపిస్తే ఆత్మగౌరవాన్ని ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు.మా అభ్యర్థులను బెదిరిస్తే భాస్కర్ రావు నీకు చింత పడతదన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ భయపడొద్దని,జానారెడ్డిని ఓడించడానికి భాస్కర్ రావు ఇంటింటికి తిరిగాడు.నల్గొండ జిల్లాలో 18 మున్సిపాలిటీల్లో గెలుస్తామన్నారు.తెలంగాణలో మున్సిపాలిటీల్లో 17,472 కోట్లు ఖర్చు పెట్టాం.

నల్గొండ జిల్లా మున్సిపాలిటీల్లో 2028 కోట్లు ఖర్చు పెట్టాం.మిర్యాలగూడ మున్సిపాలిటీలో 295 కోట్ల ఖర్చు చేశాం.మున్సిపల్ శాఖ నా దగ్గరే ఉందని,మున్సిపాలిటీల అభివృద్ధి నా బాధ్యతన్నారు.వడ్డించే వాడు మనవాడు,అడిగే వాడు మన వాడు ఉండాలి,3 ఏళ్ల తర్వాత, మళ్లీ అధికారంలో మేమే ఉంటాం. మున్సిపాలిటీలను అద్దంలా తీర్చిదిద్దుతామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే పేదవాడు గెలిచినట్లే,అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీ గెలిపించాలని కోరారు.గతంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు దేనికైనా పనికి వచ్చాయా..? సారె పెట్టినట్లుగా ఆడబిడ్డలు ఇందిరమ్మ చీరలు కట్టుకుని వచ్చారు.జమ్మికి వచ్చిన పాలపిట్టల్లా ఇందిరమ్మ చీరల్లో ఆడబిడ్డలు కనిపిస్తున్నరు.ఓటేసే ముందు సన్నబియ్యం,రేషన్ కార్డు,రైతు భోరోసా,రుణమాఫీ,బస్సు ప్రయాణం,70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు,ఇందిరమ్మ ఇళ్లను గుర్తు ఉంచుకోవాలని కోరారు. 123 మున్సిపాలిటీల పైన కాంగ్రెస్ జెండా ఎగురుతుందని చెప్పారు. ఈ సమావేశంలో మంత్రులు,ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీక్రి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్ట్రీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్‌ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమిషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం‘ అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు. అందుకే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. అందరి ఫోన్లు ట్యాపింగ్ చేసి పౌరహక్కులు కాలరాసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై నిప్పులు చెరిగారు. బీజేపీ కార్యాలయంలో క్లర్క్ ఫోన్ సైతం ట్యాపింగ్ చేశారంటూ విమర్శించారు. సిట్ నోటీసులు టీవీ సీరియల్‌ను తలపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తద్వారా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి రాజకీయ దురహంకారం పెరిగిందని రాష్ట్ర బీజేపీ చీఫ్ ఎన్ రాంచందర్ రావు మండిపడ్డారు. బీజేపీని చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ భయపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గెలిస్తే మాత్రం ట్యాక్స్‌లు పెరుగుతాయని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలంటే మాత్రం.. ఈ మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి తీరాలని కేడర్‌కు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి.. బీజేపీ జెండాను ఎగురవేయాలని కార్యకర్తలకు టీబీజేపీ చీఫ్ రాంచందర్ రావు స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్థాలను ప్రచారం చేస్తున్నారు' అని ÷ర్ అయ్యారు.'సిగ్గు లేకుండా ఫ్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ఫ్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ఫ్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ఫ్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి.. ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ఎ÷–లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## గాడితప్పుతున్న పార్లమెంట్ సమావేశాలు

పార్లమెంట్ సమావేశాలు గాడి తప్పాయి. సభలో చర్చలకు ఆస్కారం లేదు. రూల్స్ పాటించడం లేదు. అటు ప్రభుత్వం, ఇటు విపక్షం రెండు పక్షాలు కూడా పంతాలకు పోతూ ప్రజాధనాన్ని, సమయాన్ని వృధా చేస్తున్నాయి. పోడియంలోకి దూసుకుని రావడం, అరవడం, కేకలు పెట్టడం సభనుంచి వెళ్లిపోవడం ఏ రకమైన ప్రజాస్వామ్యమో కాంగ్రెస్ చెప్పాలి. గత మూడు రోజులుగా ఇదే తంతు సాగుతోంది. గతంలో లాగానే ఈ బడ్జెట్ సమావేశాల్లో కూడా ఇది కనిపిస్తోంది. సమస్యలను చర్చించడానికి ఉన్న పద్దతులను వదిలేసి కాంగ్రెస్ సభాస్తంభన అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. కేవలం సభ కార్యక్రమాలకు అవరోధం లేదా, అంతరాయం కల్పించడం ద్వారా సభా కార్యక్రమాలు సాగకుండా చేస్తోంది. గతంలో అనేక సందర్భాల్లో ఇదే పద్దతిని అవలంబించింది. సాధారణంగా బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ, ఆ తరవాత బడ్జెట్‌పై చర్చలు ప్రధానంగా ఉంటాయి. ఈ సందర్భంగా ఏదేని అంశాన్ని చర్చించే అవకాశం ఉంటుంది. కానీ కాంగ్రెస్ చర్చ కోరుకోవడం లేదు. కేవలం రచ్చనే కోరుకుంటోంది. దీంతో ప్రచారం వస్తుందన్న ధీమాలో ఉంది. ఇకపోతే ప్రధానంగా మాజీ ఆర్మీ చీఫ్ నరవణె పుస్తకం ఆధారంగా చైనా సరిహద్దుల్లో పరిస్థితులు, అమెరికాతో ఒప్పందం పైనా చర్చించాలని రాహుల్ లేదా కాంగ్రెస్ కోరుకుంటోంది. అయితే దీనికి కొన్ని రూల్స్ ఉన్నాయి. ఈ మేరకు చర్చకు ప్రతిపాదించి, చర్చ చేయవచ్చు. ఇకపోతే అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ప్రభుత్వం ప్రకటన చేయకముందే కాంగ్రెస్ యాగీ చేస్తోంది. ఇంతకాలం ట్రేడ్ డీల్ జరగనందుకు మోడీపై దుమ్మెత్తి పోసారు. మన సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పుడు ట్రేడ్ డీల్ కుదరగానే అదేదో ద్రోహం జరిగినట్లుగా లేదా మోడీ అమెరికాకు అమ్ముడు పోయినట్లుగా ఆరోపిస్తున్నారు. పార్లమెంటులో ప్రభుత్వం ప్రకటనకు సిద్ధంగా ఉన్న సమయంలోనే సమావేశాల్లో రచ్చ చేయడం కాంగ్రెస్‌కే చెల్లింది. అమెరికా -భారత్ మధ్య వాణిజ్య ఒప్పందం జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌సోషల్ మీడియాలో ప్రకటించటం, ఆ తరువాత మన ప్రధాని మోడీ అవునన్నట్లుగా ట్రంప్‌నకు ధన్యవాదాలు చెప్పుకోవటం జరిగింది. భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించేదిగా ఉన్నదీ లేనిదీ చర్చిస్తే తెలుస్తుంది. ఏకపక్షంగా అదనపు సుంకాలు విధించటం దగ్గర నుంచి మన ఆర్థిక వ్యవస్థను అవహేళన చేయటం దాకా ట్రంపు సాగించిన బెదిరింపులపై భారత్ ఓపిక పట్టింది. యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కుదరగానే ఇప్పుడు ట్రంప్ దిగివచ్చారు. అయితే దీనిని సానుకూలంగా చూడాల్సి విపక్షం ప్రభుత్వం లొంగిపోయిందని విమర్శలకు దిగడం ఎంతవరకు సమంజసమో సమాధానం చెప్పాల్సిందే! దేశ అవసరాలను బట్టి, అవకాశాలను బట్టి మనం వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు చేసుకోవటం సాధారణ విషయం. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఇదే చేస్తుంది. నిజానికి అహంకారపూరితంగా అమెరికా అధ్యక్షుడు బెదిరింపు ధోరణితో వ్యవహరించారు. మన దేశం చౌకగా రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తుంటే- వద్దని అడ్డం పద్దతి. మన దేశ రైతాంగాన్ని దారుణంగా దెబ్బ తీసేవిధంగా తన వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకోవాలని ఒత్తిడి తెచ్చారు. మనం ఏయే దేశాలతో వాణిజ్య సంబంధాలను కలిగి ఉండాలో, కూడదో అదే నిర్దేశించాలని చూశారు. . ఇలాంటి తలబిరుసు పెత్తనానికి భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ తలవొంచకూడదని నిర్ణయించి, ఇంతకాలం ట్రేడ్ డీల్‌ను పక్కన పెట్టింది. పాకిస్తాన్-ఇండియా యుద్ధాన్ని తానే ఆపానని ట్రంప్ అనేకసార్లు ప్రకటించుకున్నా, భారత్‌పై సుంకాలను భారీగా విధించినా, అక్రమ వలసల పేరిట భారతీయులకు సంకెళ్లు వేసి, దేశంలో దించిపోయినా- భారత్ ఓపిక పట్టింది. ఇప్పుడు కూడా ట్రంప్ ప్రకటించేదాకా ఒప్పందంపై మనం ముందుకు రాలేదు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి ఎన్నికయ్యాక- తన దారిలోకి రాని దేశాలపై ఎడాపెడా సుంకాలు విధించటం ఒక వ్యూహంగా ఎంచుకున్నారు. కెనడా, బ్రిటన్, దక్షిణ కొరియా వంటి మిత్రదేశాలపైనా, రష్యా, చైనా వంటి పోటీ దేశాలపైనా విరుచుకుపడ్డాడు. సుంకాల విధింపుతో ఆయా దేశాల వాణిజ్యానికి తాత్కాలికంగా నష్టం కలిగించారు. అయితే ధరలు పెరిగి అమెరికా పౌరులకు కూడా అంతే సమస్య ఎదురవుతుంది. దీంతో, ట్రంప్ దూకుడుకు వ్యతిరేకంగా అమెరికాలోనూ పెద్దఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. సుంకాలు ఎదుర్కొన్న అనేక దేశాలు సైతం అదే పద్ధతిలో సమాధానం చెప్పాయి. నీకు మేమంత దూరమో మాకు నువ్వూ అంతే దూరం అని సమాధానం ఇచ్చాయి. భారత్ కూడా అదే పద్ధతిని అవలంబించింది. మోడీ ప్రభుత్వం ఏ మాత్రం లొంగుబాటుకు ఒప్పుకోలేదు. మనపట్ల అమెరికాలోనే సానుకూలత వ్యక్తం అయ్యింది. అమెరికాలో ఒత్తిడి తట్టుకోలేక ట్రంప్ భారత్‌తో ఓ రకంగా కాళ్ల బేరానికి వచ్చాడని చెప్పుకోవాలి. అంతేగానీ భారత్ పరువు పోయిందని, మోడీ లొంగిపోయాడని విమర్శించే వారికి అంతర్జాతీయ వ్యవహారాలు తెలియవను కోవాలి. ఈ విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు ముందున్నారు. ట్రంప్ బెదిరింపులకు లొంగివుంటే ఎప్పుడో ఒప్పందం ఖరారు అయ్యేది. అయితే ఇవన్నీ చర్చించాల్సిన అంశాలే. కాదని ఎవరూ అనరు లేదు. పార్లమెంటులో చర్చకు ముందే గలాభా సృష్టించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ పైత్యాన్ని చాటుకుంది. మోడీ ప్రకటన చేసే వరకు ఆగాలి. తాము కోరుకున్నట్లు ఇప్పుడే..ఈ క్షణమే చర్చ జరగాలని అనుకోవడం దుర్మార్గం తప్ప మరోటి కాదు. పార్లమెంటులో సమస్యలపై చర్చించకుండా, జారుకోవడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి.

# రాష్ట్రంలో మత రాజకీయాలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### --- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామా చంద్ర రావు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత రాజకీయాలు చేస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆరోపించారు.మత ప్రచారం చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బుధవారం మహబూబ్నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కాలేజ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన బీజేపీ విజయ సంకల్ప సమ్మేళన మహసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మా మహేష్ గౌడ్ ను ప్రశ్నిస్తున్నాను. తెలంగాణ రాష్ట్రంలో మత రాజకీయాలు చేస్తున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాదా అని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అంటే ముస్లిం ముస్లిం అంటే కాంగ్రెస్ అని ప్రచారం చేసుకున్నది మరిచిపోయారా అని నిలదీశారు. రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతుంటే చర్యలు లేవన్నారు. దేవాలయాల ధ్వంసం పై బిజెపి మాట్లాడితే మతం రంగు పూయటమా అని నిలదీశారు. దేవాలయాలపై దాడులు చేసే వారిని వదిలేసి ప్రశ్నించే వారికి మతోన్మాదులని ఆరోపించడం సరికాదన్నారు. మతోన్మాదులు కాంగ్రెస్ పార్టీ వారని ఆరోపించారు. నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి మహాసభ జరుగుతుంటే బీజేపీ నాయకులను కార్యకర్తలను హౌస్ అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. మీ మీటింగులు పెట్టుకోవడానికి బిజెపి అంటే భయం ఎందుకని ప్రశ్నించారు. బిజెపి అంటే కాంగ్రెస్కు భయం పుట్టుకొస్తుంది అన్నారు. అందుకే బిజెపిని అణచివేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి రాజకీయ దురాహంకారం పెరిగింది అన్నారు. ఇదే దురాకారం బి ఆర్ ఎస్ ను ఫామోహౌస్కు పట్టిందనే




విషయం కాంగ్రెస్ పార్టీ మర్చిపోయింది న్నారు. ఆ రోజుల్లో టిఆర్ఎస్ నాయకులు సారు కారు 16 సీట్లు అన్నారు అవన్నీ ఎక్కడ పోయాయని అన్నారు. అందులో 8 కాంగ్రెస్ ఎనిమిది బిజెపి ఒకటి మజిలీస్ పార్టీ పార్లమెంటు సీట్లు సాధించాయన్నారు. టిఆర్ఎస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో గుండు సున్నా వచ్చిందన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా భారతీయ జనతా పార్టీ సత్తా చాటింది అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 6000 మంది పోటీ చేస్తే 1000 మంది బిజెపి అభ్యర్థులు గెలిచారని గుర్తు చేశారు. పదివేల మంది వార్డ్ మెంబర్లు 1200మంది ఉపసర్పంచ్లు గెలిచారు అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో పెరుగుతున్న దానికి ఉదాహరణ దీనికి మించి వేరేది లేదన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ లు బిజెపి అంటే భయపడుతున్నాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా భారతీయ జనతా పార్టీ భారీ స్థాయిలో విజయం సాధించి సత్తా చాటుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలకు ప్రజలు గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణకు బిజెపి ఏం చేసిందని అడుగుతున్నారని దేశ బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయింపులు ఉన్నట్లే అన్నారు, తెలంగాణ బడ్జెట్లో మహబూబ్నగర్ కి ఏం కేటాయించారు చూపాలని ఎదురు తిరిగారు. బడ్జెట్లో జిల్లాలకు రాష్ట్రాలకు సపరేట్ గా ఉండవు దేశంలోని అన్ని రాష్ట్రాలకు అన్ని ప్రాంతాలకు అనుకూలంగా కేటాయింపులు జరుగుతాయని అన్నారు. రైల్వే బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణకు 5000 కోట్లకు పైగా నిధులు నిధులు కేటాయించబడ్డాయి అన్నారు. రాష్ట్రంలో మానభంగాలు దొంగతనాలు హత్యలు జరుగుతున్నాయి ల్యాండ్ ఆర్డర్ తప్పు తప్పిందని మండిపడ్డారు. లా మినిస్టర్, హో శాఖ,విద్యా శాఖ, మున్సిపల్ శాఖ లను మంత్రి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్వర్తిస్తు ఆయా శాఖల్లో ఫేయిల్ అయ్యారని అన్నారు. మున్సిపాలిటీల్లో నాకు ఓట్లేయని ఏ మొహం పెట్టుకొని అడుగుతారని అన్నారు. బిజెపి గెలిస్తే రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంతో చర్చించి అధిక నిధులు తీసుకువచ్చి అభివృద్ధిని వేగవంతం చేస్తామని అన్నారు. బిజెపి గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ టిఆర్ఎస్ గెలిస్తే ట్యాక్స్ వేస్తారు, జేబుల్లో డబ్బులు కూడా తీసుకుంటారని అభివృద్ధి మాత్రం జరగదు అన్నారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం రెండుసార్లు టిఆర్ఎస్కు అవకాశం ఇచ్చినట్లే బిజెపి కూడా అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సత్తా చాటితే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అందుకోసం కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. అభివృద్ధి కోసం ఓటర్లు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

### స్పీకర్ సహకారంతో 20వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

### 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజు ముదిరాజ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : హస్తం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజు ముదిరాజ్ అన్నారు. బుధవారం 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కాకి విజయలక్ష్మి నాగరాజ్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాకి రంగరాజు ముదిరాజ్ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్పీకర్ సహకారంతో వార్డుకు అధిక నిధులు తీసుకువచ్చి 20వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చూస్తానని అన్నారు. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.20వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ డ్రైనేజీ, పనులు పూర్తి చేస్తానని తెలిపారు. మీ కుటుంబంలో ఒకరిగా మసులుకుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 15వ వార్డులో బీఆర్ఎస్ ఖాళీ

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నేతలు
### పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు
### మాజీ ఎంపీపీ ఇద్రిస్ ఖాన్ ఆధ్వర్యంలో భారీగా చేరిన నాయకులు

రంగారెడ్డి బ్యూరో,ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర):షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. బుధవారం పట్టణంలోని 15వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఆ పార్టీకి చెందిన కీలక నేతలు, కార్యకర్తలు భారీగా కాంగ్రెస్‌లో చేరారు.?మాజీ ఎంపీపీ కాజా ఇద్రిస్ ఖాన్, సీనియర్ నాయకులు జ్రముద్ ఖాన్, యువనేత అందే మోహన్ ఆధ్వర్యంలో సాధిక్ సహకారంతో 15వ వార్డుకు చెందిన సుమారు 30 మంది బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డిలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.?మున్సిపల్ ఎన్నికల



ప్రచారంలో భాగంగా 2వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి బచ్చలి నరేష్ విజయాన్ని కాంక్షిస్తూ నేతలు ముమ్మరంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూప్రస్తుతం షాద్‌నగర్ 15వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, ఇస్తున్న భరోసా చూసి యువత స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ? పార్టీల చేరిన వారిలో ఫరూక్ బాయ్, మూర్తి, సురేందర్, సుదీప్, సుదీప్ కుమార్, రాఘవేంద్ర, భరత్, కేశవులు, శివకుమార్, శ్రావణ్,రాకేష్, ఫరూక్ బాయ్, జాఫర్, విష్ణు, విక్రమ్ గోపాల్ మరో 20 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికలకు మించి స్పందన

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
### ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తాలి
### 18వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
### రూ.184 కోట్లతో చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపడతాం
### శ్రీనగర్, భాగ్య నగర్ కాలనిలలో కాంగ్రెస్ ప్రచారానికి అద్భుత స్పందన
### ప్రచారానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి శివశంకర్ గౌడ్
### కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి సంతోషి భాయి చందులాల్ కు ఓటర్ల స్పందన

రంగారెడ్డి బ్యూరో, ఫిబ్రవరి04(విజన్ ఆంధ్ర):మున్సిపల్ ఎన్నికలు అసెంబ్లీ ఎన్నికలను మించి తలపిస్తున్నాయని పట్టణంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ జోరు కనిపిస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. బుధవారం పట్టణంలోనీ 18వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాది జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, అగ్గనూర్ బస్వం, రాజేందర్ రెడ్డి, సుదర్శన్ గౌడ్ తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కాలనీలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం కాలనీవాసులతో ప్రత్యేకంగా కలుసుకొని కాంగ్రెస్ అభ్యర్థి జమాల్పూర్ సంతోషి భాయి చందులాల్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రజల నుండి భారీ స్పందన లభించడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. 18 వ వార్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..పట్టణంలో అభివృద్ధి విషయంలో స్వర్ణ యుగం మొదలైందని మున్సిపల్ ఎన్నికల్లో తన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తే పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. 184



కోట్లతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా బ్రిడ్జి నిర్మాణం రూపొందించామని తెలిపారు.అభ్యర్థి సంతోషి బాయ్ కోరిన విధంగా షిమ్లా కాలనీలో అనేక అభివృద్ధి పనులు ఇంకా చెప్పటాల్సి ఉందని ఎలక్షన్ కోడ్ వచ్చినందుకు పనులు నిలిపివేశారని ఎన్నికల తర్వాత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడతానని స్పష్టం చేశారు. సంతోషి బాయిని భారీ మెజార్టీతో గెలిపించండిసంతోషి బాయిని భారీ మెజార్టీతో గెలిపించండి.. అంటూ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఓటర్లను కోరారు. శ్రీనగర్ కాలనీ భాగ్యనగర్ కాలనీలలో చేపట్టిన ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. 18 వ వార్డులో భారీ స్పందన చూస్తుంటే పట్టణంలోని అత్యధిక మెజార్టీ వచ్చే వార్డు ఇదని తెలిపారు. మున్సిపల్ పీఠం హస్తగతం కావడంలో ఎలాంటి సందేహం లేదని ప్రతాపరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ ప్రచారంలో రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, సుదర్శన్ గౌడ్ ఇబ్రహీం భస్మం రాజేందర్ రెడ్డి సురేందర్ అశోక్ కత్తి చంద్రశేఖరప్ప, సర్పంచ్ ఎంసి రాజు, ఉప సర్పంచ్ అశోక్, చిలకమర్రి సర్పంచ్ రవీందర్ రెడ్డి, మండల సర్పంచ్ల సంఖ్య అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# పోటీచేసే అభ్యర్థులకు అవగాహన సధస్సు

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ జిల్లాలోని మునిసిపల్, కార్పొరేషన్,భూత్పూర్,దేవరకద్ర మున్సిపాలిటీలకు జరుగనున్న రెండవ సాధారణ ఎన్నికలు - 2026 ఎన్నికల్లో వార్డ్ మెంబెర్స్ గా కార్పొరేటర్ గా పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిమితి, ఎన్నికల్లో ప్రచార నిమిత్తం చేసే ఖర్చు ల వివరాలు ఏ విధంగా నమోదు చేయాలో పోటీలో ఉన్న అభ్యర్థులకు మహబూబ్ నగర్ కార్పొరేషన్ కు సంబంధించి అంబేడ్కర్ కళాభవన్ లో,భూత్పూర్ కు సంబంధించి భూత్పూర్ మున్సిపాలిటీ లో,దేవరకద్ర కు సంబంధించి ఎం.పి.డి.ఓ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సదస్సు కు జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు శ్రీనివాస్ బాబు హాజరై అభ్యర్థులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణకు సంబంధించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు తెలిపారు.. ఈ నెల తేదీ 5 తేదీ 7 మరియు 9 వ తేదీ లలో వ్యయశీ చేయు సమయంలో వ్యయాలకు సంబంధించిన వౌచర్లు, బిల్లులు తీసుకొనవలెను మరియు వాటిని రిజిస్టర్ల తనిఖీ సమయంలో అభ్యర్థి గాని అతని ఏజెంట్ గాని హాజరై వారి రిజిస్టర్ లు సంబంధిత అధికారుల చే వెరిఫై చేయించుకొనవలెనుఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే అన్ని లావాదేవీలు నిర్వహించడం. ఎన్నికల ఖర్చులన్నింటినీ అభ్యర్థి ఎన్నికల ప్రయోజనం కోసం తెరిచిన




బ్యాంకు ఖాతా నుండి చెల్లించాలి అన్నారు. అంతే కాకుండా ఇట్టి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ . జిల్లా ఎన్నికల అథారిటీ ఎన్నికలు నిష్పక్ష పాతంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యయ పరిశీలన నోడల్ అధికారి కె. టైటస్ పాల్ మాట్లాడుతూ ,ఎన్నికల ఫలితాలు ప్రకటించిన 45 రోజుల లోపు ఎన్నికల లో పోటీచేసిన ప్రతి అభ్యర్థి విధిగా తాము నిర్వహించిన ఎన్నికల ఖర్చుల వివరాలను సంభందించిన మునిసిపల్ కమిషనర్ లకు సమర్పించాలి లేనిచో మున్సిపల్ చట్ట ప్రకారం మరియు ఎన్నికల నిబంధనల మేరకు తగు చర్య తీసుకొనబడును అని తెలిపారు..ఇట్టి కార్యక్రమం లో నోడల్ టీం సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, మనసుర్,నంద కిశోర్ అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు పాల్గొన్నారు

# బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన జినుక రవి

మంథని , ఫిబ్రవరి 04: మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన జినుక రవి బిఎస్పీలో చేరారు.బహుజన్ సమాజ్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పూలే అంబేడ్కర్ కాన్సీరామ్ ల ఆలోచన విధానాన్ని అర్థం చేసుకొని బీఎస్పీలో చేరిన జినుక రవి కి మంథని నియోజకవర్గ ఇంచార్జ్ జనగామ రవికుమార్,పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ పేగ నరేష్ లు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జినుక రవి మాట్లాడుతూ కన్నాల గ్రామములో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పులిపాక బంద్యాలు, రామగిరి మండల ఉపాధ్యక్షులు పిడుగురాళ్ల సదానందం, బిఎస్పి సీనియర్ నాయకులు బూడిద గట్టయ్య లు పాల్గొన్నారు.

# శివరాత్రికి ప్రతి శివాలయంలో నంది పూజ నిర్వహించాలి

### '- గోరక్ష సంఘటన మంత్రి పిలుపు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని గ్రామాల దేవాలయాలను కేంద్రంగా చేసుకొని ముఖ్యంగా ప్రతి శివాలయంలో నంది పూజలు నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ బొంబాయి క్షేత్ర సంఘటన మంత్రి ఉత్తంరావు కుదిరే తెలిపారు, బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలో గణేష్ భవనంలో నిర్వహించిన ఉమ్మడి పాలమూరు జిల్లాలకు సంబంధించిన విశ్వహిందూ పరిషత్ గోరక్ష ప్రముఖులు, బజరంగ్దళ్ కార్యకర్తలు, గోరక్షకుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ప్రతి ట్రక్కుల్లో 40-50 గోవుల కంటే తక్కువ కాకుండా విచ్చలవిడిగా రవాణా జరుగుతున్న విషయం అందరికీ తెలిసిందే, హిందువులకు ఆరాధ్య దైవం సర్వదేవతల నిలయమైన "గోమాత" అందుకనే గోవును రక్షించాలి, గోరక్షణ ప్రభుత్వం చేపట్టాలి, ఇందుకోసం త్వరలో ప్రతి జిల్లాలో బహిరంగ సభలు ఏర్పాటు చేయబోతున్నాము, అందులో భాగంగా ముఖ్యంగా ఈ మాసంలో వచ్చే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి శివాలయంలో ప్రతి శివ భక్తుడు ప్రతి హిందూ కుటుంబము ఆరోజు ప్రత్యేకంగా "నంది పూజ" కార్యక్రమాలు నిర్వహించాలి అని తెలియజేశారు, అందుకోసమై బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ ఇప్పటినుండే ప్రతి మండలంలో, ప్రతి గ్రామాలలో గోరక్షకు సంబంధించి ఐదు మంది సభ్యులతో కమిటీలు వేయాలి, అని చెప్పారు త్వరలో విశ్వహిందూ పరిషత్ గోసంరక్షణ ఆధ్వర్యంలో ఒక్క గోవు కానీ ఎద్దు కానీ కళేపరాలకు తరలించకూడదు అని డిమాండ్తో జిల్లా కలెక్టర్లకు, జిల్లా ఎస్పీకి ,ఎమ్మార్వోలకు, అన్ని పోలీస్ స్టేషన్లో, గ్రామ సర్పంచులకు, వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు, ఈ సమావేశంలో తెలంగాణ ప్రాంత గోరక్ష సంయోజక సుభాష్ గో సంరక్షణ ట్రస్ట్ సహకార దర్శి నెల్లూరు శ్యామ్ కుమార్ , విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు మద్ది ఆది రెడ్డి, పాలమూరు విభాగ కార్యదర్శి నలిగేసి లక్ష్మీనారాయణ, బజరంగ్దళ్ రాష్ట్ర గోరక్ష సభ్యులు సురేష్ కుమార్, మరియు వివిధ జిల్లాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాయంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 ( విజన్ ఆంధ్ర ) : శాయంపేట తహసిల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, జాతీయ రహదారులు, మీ సేవా సర్టిఫికెట్స్, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, తదితర రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయకూడదని తెలియజేశారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాన్సర్ ప్రొఫెసర్లకు 'ది బెస్ట్ ఆంకాలజిస్టు అవార్డ్స్-2026' ప్రదానం



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : క్యాన్సర్ నిర్మూలనతో పాటు వ్యాధి బారిన పడినవారిలో ఆత్మధైర్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని ఓయూ రిజిస్ట్రార్ జి.నరేష్ రెడ్డి తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నారాయణగూడలోని రాజా బహదూర్ వెంకట్రామన్ రెడ్డి మహిళా కళాశాల ఆడిటోరియంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన, నియంత్రణ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి హెచ్ఓడీ, ప్రొ.రఘు రామన్, నిమ్స్ ఆంకాలజీ విభాగం హెచ్ఓడీ, ప్రొ.సదాశివుడు, ఎంఎన్‌జే ఆసుపత్రి సీనియర్ ప్రొ.గాయత్రి పలాట్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జి.అచ్యుతాదేవి, లయన్స్ రమాదేవి రెడ్డి, ప్రేమ్‌చంద్ మునోత్ జైన్, ఓయూ రిసెర్చ్ స్కాలర్ డా.రవితేజ, సంస్థ అధ్యక్షులు డా.రాజనారాయణ ముదిరాజ్ పాల్గొని అవగాహన కల్పించారు. క్యాన్సర్ నివారణకు విశేషంగా కృషి చేస్తున్న తెలంగాణ డాక్టర్లు ప్రొ.ఆర్.రఘురామన్, ప్రొ.గాయత్రి పలాట్, ప్రొ.సదాశివులకు ది బెస్ట్ ఆంకాలజిస్టు అవార్డు-2026ను ప్రదానం చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డా.ఏ.సి.హెచ్.ప్రద్యుత, డా.జి.విజయలక్ష్మి, డా.రుమిలా సీతారామన్, కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, ఆరెకటిక బిచ్చుకారి సూర్య, సాక్షి బోరా పాల్గొన్నారు. ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం చైతన్యపురిలోని రక్షక ఆసుపత్రి సౌజన్యంతో జరిగిందన్నారు.

## పోలింగ్ బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా ఉండాలి

### -- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన ప్రింటింగ్ ప్రెస్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తో కలిసిఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 347 మంది, భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని 10 వార్డులలో 41 మంది, దేవరకద్ర మున్సిపల్ పరిధిలోని 12 వార్డులలో 40 మంది, అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 2 మున్సిపాలిటీలలో మొత్తం 428 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ కమిషనర్ రామానుజుల రెడ్డి,బ్యాలెట్ పేపర్ ప్రింటింగ్ నోడల్ అధికారిడి.ఆర్.డి. ఓ నర్సింహులు,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి,ఉద్యాన శాఖ డి.డి.వేణుగోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 04,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన శారద ప్రింటింగ్ ప్రెస్ ను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 240 మంది, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 173 మంది, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో 107 మంది, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని 22 వార్డులలో 113 మంది, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో 60 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో మొత్తం 693 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం ఫిబ్రవరి- 04( విజన్ ఆంధ్ర)ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో లిఇందిరా మహిళా శక్తి పథకంలి క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు, సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్ ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,లి సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. త్వరలో పవర్ ప్లాంట్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు. ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని ఆదేశించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు. మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు. ప్రతిరోజు 12 నుండి 15 వేల ఆదాయం రానున్నదని, ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని, అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చు 1.50 కోట్లు కాగా, 2 కోట్ల ఋణం అవసరమని, ఇందులో 85 లక్షల సబ్సిడీ ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నిర్వహణ ఖర్చులు పోను మొదటి, రెండు సంవత్సరాలు 4 లక్షలు, మూడవ సంవత్సరం 5 లక్షలు, ప్రతి సంవత్సరం పెరుగుతూ, 11వ సంవత్సరం 10 లక్షలు, 12వ సంవత్సరం 16 లక్షలు, ఇలా 13వ సంవత్సరం నుండి ఋణం తీరగానే 40 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. 25 సంవత్సరాల వరకు ఆదాయం వస్తుంటుందని, కనీసం నిర్వహణను బట్టి, మరికొన్ని సంవత్సరాలు ఆదాయం రావచ్చని కలెక్టర్ తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యచే నిర్వహించనున్నట్లు తెలిపారు. నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎస్ఇ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, డిపిఎం శ్రీనివాస్, ఏపీఎం హరినాథ్, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు వి. జ్యోతి, రత్నకుమారి, రాధ, తదితరులు పాల్గొన్నారు

## పీఎం శ్రీ నిధులను పాఠశాలలకు వినియోగించుకోవాలి

### అదనపు కలెక్టర్ భాస్కరరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): పీ.ఎం.శ్రీ నిధులను పాఠశాలలకు తప్పక వినియోగించు కోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారుబుధవారం మినీ మీటింగ్ హాల్ లో పీఎం శ్రీ (పి ఎం శ్రీ) పాఠశాలల కు మంజూరైన నిధులను నిబంధనల మేరకు వినియోగించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, హెడ్మాస్టర్లకు, ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమావేశంలో అన్నారు. పీఎం శ్రీ పథకం పరిధిలో ఉన్న పాఠశాలలలో యోగా , సైన్స్, గణిత ప్రయోగాలకు కావలసిన పరికరాల కొనుగోలు, విద్యార్థులకు విజ్ఞాన, పరిశ్రమల అవగాహన పర్యటనలు,కళలు--హస్తకళల వంటి సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాల నిర్వహణ కోసం మంజూరైన నిధులను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లా లో పి.ఎం శ్రీ కింద 25 పాఠశాలలకు గ్రాంట్ లకు సంబంధించిన బిల్లులు ఆన్లైన్ లో సమర్పించాలని, ట్రెజరీ అధికారులు నిబంధనల మేరకు త్వరగా మంజూరు చేయాలని ఆదేశించారు. పీఎం శ్రీ పాఠశాలల్లో అన్ని కార్యక్రమాలు నిర్ణీత కాలవ్యవధిలో సక్రమంగా అమలయ్యేలా ప్రధానోపాధ్యాయులతో నిరంతర సమన్వయం పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. జిల్లాలో ప్రి మెట్రిక్ ఉపకార వేతనాలకు తక్కువగా దరఖాస్తు చేసుకున్నారని, అర్హత గల వారు అందరినీ దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. త్వరలో పాఠశాలల వారీగాసమీక్షించడం జరుగుతుంది అని తెలియచేశారు. ప్రతీ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని నోడల్ అధికారిగానియమించి,యుద్ధ ప్రాతిపదికన ఉపకార వేతనాల దరఖాస్తులు పూర్తి చేయాలని కోరారు. జిల్లాలో ఏ టి సి లు గా మార్చిన ఐటిఐలలో వచ్చిన కొత్త కోర్సుల గురించి విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. మార్చి నెలలో దేశవ్యాప్తంగా 3 వ తరగతి విద్యార్థులకు జరిపే ఎఫ్ ఎల్ ఎస్(ఫౌండేషనల్ లర్నింగ్ స్టడీ) మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ట్రెజరీ అధికారి మోహన్,,అదనపు సాంఘిక సంక్షేమ అధికారి,మండల విద్యాధికారులు, పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సెక్టోరియల్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పినపాక లో పర్యటించిన నీటిపారుదల శాఖ డి ఈ నాగమల్లేశ్వరరావు

**- అలుగులు కట్టించాలని రైతులు అభ్యర్థన**
**- కాంట్రాక్టర్ కక్కుర్తి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ధ్వంసమైన అలుగులు**
**- నాలుగు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారు రైతులు**



పినపాక,ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర): పినపాక, గోపాలరావు పేట, తోగ్గూడెం గ్రామాలలో చెరువులను డి ఈ నాగమల్లేశ్వరరావు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఆనాటి అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్ కక్కుర్తి పనులతో కప్పలకుంట, బాపని కుంట, చీమలచెరువు అలుగుల మరమ్మత్తులు నాసిరకంగా నిర్మించారు. రెండు అడుగులు కాంక్రీట్ పోయాల్సి ఉండగా 6 అంగుళాలతో సరిపెట్టుకున్నారు. అలుగుల ధ్వంసంతో బయటపడ్డ కాంట్రాక్టర్ నాసిరక పనులు. అప్పటి అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే కాసుల కోసం ఆశపడ్డ కాంట్రాక్టర్ నాశరకంగా నిర్మించి ఉంటారని వారు చేసిన అన్యాయానికి ప్రభుత్వ సొమ్మును లూటీ చేయడమే కాకుండా నాలుగు సంవత్సరాలుగా నీటి ఎద్దడితో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలపడంతో అలుగుల ఎస్టిమేట్ తీసుకొని త్వరగా పనులు వచ్చే విధంగా కృషి చేస్తామని డి ఈ నాగమల్లేశ్వరరావు తెలిపారు. అలాగే బాపని కుంట అలుగు మరమ్మత్తులకు 9 లక్షల మంజూరయ్యా అని త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు బాపరకుంట రైతులకు తెలిపారు. అక్కడినుండి మూడు కిలోమీటర్లు అడవిలో నడిచి స్వయంగా చెక్ డ్యామ్ పరిశీలించారు. చెక్ డ్యాం కాలువ 10 మీటర్ల వరకు దెబ్బ తినడం తో వాటర్ లీకేజ్ ఏర్పడి చెరువులోకి నీళ్లు వచ్చే పరిస్థితి లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఈ పది మీటర్ల వరకు ఎస్టిమేట్ వేసి పనులు వచ్చే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. అక్కడినుండి మారేడు బాగా చెరువు కు వెళ్లి అక్కడ రైతులను సమస్య అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో స్టోరేజ్ ఎక్కువగా ఉండడంవల్ల చెరువు కట్ట పైనుండి నీళ్లు వచ్చే అవకాశం ఉందని 2025 ఆగస్టులో చెరువు పూర్తిగా నుండి తెగే పరిస్థితి ఏర్పడితే రైతులు అందరూ కలిసి ట్రాక్టర్లతో మట్టిపోసి ప్రమాదం జరగకుండా నిర్మూలించగలిగాము అని ఉప సర్పంచ్ అచ్చా నవీన్, గంగారమైన రామకృష్ణ, కొంపెల్లి సంతోష్ లు తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే చెరువు కట్ట ఎత్తు ఒక మీటరు లేపే విధంగా పనులు చేయాలని గ్రావెల్ తో ఫినిషింగ్ ఇవ్వాలని డి. ఈ రాఘవేంద్రరావుకి సమస్య తెలుపుకున్నారు. అక్కడనుండి తోగ్గూ డెం గ్రామంలో చీమలకుంటకు వెళ్లి పరిశీలించారు. అన్ని చెరువులను పరిశీలించిన డి ఈ నాగమల్లేశ్వరరావు కావలసిన పనులు ఎస్టిమేషన్ వేసి పంపి పరిష్కారం చూపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నరేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, తోగ్గూడెం ఉప సర్పంచ్ అచ్చా నవీన్, గంగరబోయిన రామకృష్ణ, పులుగుజ్జు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## డా.గౌస్ మోహియోద్దీన్ కు మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజిస్ట్ అవార్డు-26



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : క్యాన్సర్ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపదించుకొని దాని నివారణ కొరకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ కన్స్యూమర్స్ డిస్ప్యూట్ రైట్స్ సెల్ కమిషన్ అధ్యక్షురాలు, మాజీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ జి.రాధారాణి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ వ్యాధి అవగాహన శిబిరంలో ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తన భర్త కూడా క్యాన్సర్ ను జయించారని చెప్పారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఎం.ఎన్.జే ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ అండ్ రీజినల్ క్యాన్సర్ సెంటర్ అసిస్టెంట్ ప్రొ.డా.గౌస్ మొహిద్దిన్ కు మోస్ట్ ఎమర్జింగ్ ఆంకాలజిస్ట్ అవార్డు-2026 ప్రధానం చేశారు. టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా క్యాన్సర్ వ్యాధి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ర్యాలీలు సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో ఓయూ జాయింట్ డైరెక్టర్ అడ్మిషన్స్ ప్రొ.అక్తర్ అలీ, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ షరీఫ్, మాజీ అడిషనల్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ సి.ఎన్.సి.ఎల్.ఎన్ గాంధీ కో-ఆర్డినేటర్లు జి.వేణుగోపాల్, బిచ్చుకారి, ఆరెకటిక సూర్య పాల్గొని ప్రసంగించారు.

## మాలమహానడు ఆధ్వర్యంలో మాల కుల ప్రజా ప్రతినిధులకు సన్మానం



జన్నారం, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : మాలమ హానడు ఆధ్వర్యంలో మాల కులానికి చెందిన ప్ర జాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఇటీవ ల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో జన్నారం మండ లంలోని 29 గ్రామ పంచాయతీలలో మాల కులా నికి చెందిన పలువురు సర్పంచులుగా, వార్డు స భ్యులుగా పోటీ చేసి విజయం సాధించిన సంద ర్భంగా బుధవారం రోజున మండలకేంద్రంలోని జ్యో తి గార్డెన్ లో మాలమహానడు మండలశాఖ ఆధ్వ ర్యంలో వారికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పా టు చేసి ఎన్నికైన సర్పంచులను, వార్డు సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షులు దా ముక కరుణాకర్ మాట్లాడుతూ మాలలంతా ఐక్య తగా వుండి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూ పిన సేవ మార్గంలో నడవాలని మాల ప్రజాప్రతిని ధులు అందరూ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసి తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ప్పుడే సమాజంలో నిజమైన గౌరవం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదంపెల్లి సర్పంచ్ సామల విజయలక్ష్మి లక్ష్మీరాజ్యం, కిష్టాపూర్ ఉప సర్పంచ్ కోలాదేవపాల, కలమడుగు ఉపసర్పంచ్ పాత లింగన్న, వివిధ గ్రామాల వార్డు సభ్యులు మాల మహానాడు, రాష్ట్ర, జిల్లా, మండల, నాయ కులు, బొట్ల సంజీవ్, కోడి ఇసాక్, ప్రధాన కార్యదర్శి కండ్లే శ్రావణ్, భరత్ కుమార్ , రాజయ్య సార్, అలుగునూర్ పద్మారావు, మగ్గిడి తిరుపతి, పిట్ట రాజారావు, అక్కవతల దేవయ్య, పాత బాలరాజు, మేకల మాణిక్యం, గద్దల పవన్, అల్లాటి రాజన్న బత్తుల ప్రకాష్, మాల మహానాడు యువజన అ ధ్యక్షులు శరత్, యువకులు మంత్రి రాజు ,అజయ్, సుధాకర్, లడ్డు ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు శిక్షణ దరఖాస్తుకు ఈ నెల 22 వరకు అవకాశం డైరెక్టర్ శ్రీనువాస్,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 04ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్ నగర్ జిల్లా బ్రాంచ్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్-1,2,3 మరియు 4) తో పాటుగా బ్యాంకింగ్, ==దీ మరియు ాఆజ పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీ ఉమాపతి మరియు స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా లో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్యర్థులు దీనికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు"ంర్బుంఎఎఅతీఎశ్రీవ.ఎశీ.అఅ" వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు మార్చి 1 న, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణ కు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత శిక్షణ తో పాటుగా, హాస్టల్ వసతి. భోజన వసతి, స్టడీ మెటీరియల్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు "ంర్బుంఎఎఅతీఎశ్రీవ.ఎశీ.అఅ నందు నోటిఫికేషన్ చూడగలరని, ఇతర వివరాలకు 8977340006 నెంబరు ను సంప్రదించాలని తెలిపారు.

# మరో బీహార్‌లా మారుతున్న ఎపి

విజయవాడ,ఫిబ్రవరి4: ఎపి మరో బీహార్ లా మారుతోంది.. రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యింది ' అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఆరోపించారు. బుధవారం విజయవాడ ఎంబివికె లో నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా హైజాక్ అయ్యిందని అన్నారు. నిన్నటి రోజున తిరుపతి యూనివర్సిటీలో జరిగిన ఘటన అత్యంత దారుణమన్నారు. విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసి కొట్టి హింసించారని? పోలీసులు చొరవ తీసుకొని ఉండకపోతే వారిని చంపేసి ఉండేవారని ఆరోపించారు. ఇలాంటి అరాచక పరిపాలన రాష్ట్రంలో ఇంతకుముందెన్నడూ లేదు అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మరో బీహార్ లాగా మారిపోతుందన్నారు. రూల్ ఆఫ్ లా అనేది స్థాపించకపోతే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండవు అని అన్నారు.

# పిఓ,ఏపిఓలకు శిక్షణ



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్ లో అదనంగా అవసరం ఉన్న 61 మంది పి.ఓ, ఓ .పి.ఓ లకు మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ లో శిక్షణ నోడల్ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. ఎన్నికల విధులకు నియమింపబడిన అందరూ హాజరు కావాలని, ఏలాంటి పొరపాటు లకు తావివ్వకుండా విధుల్లో పని చేయాలని ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో సిఎంఓ సుధాకర్ రెడ్డి, ఎఏంఓ దుంకుడు శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్ నాగరాజు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులు




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)మున్సిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులుతెలంగాణ మునిసిపల్ ఎన్నికల బరిలో 12,993 మంది అభ్యర్థులు నిలిచినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించిందిరాష్ట్రంలోని 7 కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీల పరిధిలో 2,996 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ప్రతి వార్డుకు సగటున నలుగురు అభ్యర్థుల చొప్పున పోటీ పడుతున్నారు. ఈ నెల 9తో ఎన్నికల ప్రచారం ముగియనుంది. ఈ నెల 11న పోలింగ్ జరుగనుంది. 13న ఫలితాలు వెల్లడిస్తారు.

# నీ వెంట ఎల్లప్పుడూ నేను ఉంటా

## ఏదులాపురం మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం

## మంత్రి పొంగులేటి



ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) "రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉంది.. మీ శ్రీనన్న మంత్రిగా కీలక స్థానంలో ఉన్నాడు. మీ దీవెనలతో ఏదంటే అది చేయగలిగే శక్తి నాకు వచ్చింది.. ఇక అభివృద్ధి చేసి చూపిస్తా" అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 10, 11, 28, 29, 30 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గత పాలకుల తీరుపై నిప్పులు చెరిగారు.రావణ కాష్టాన్ని పారద్రోలారు.?రాష్ట్ర ప్రజలు పదేళ్ల 'రావణాసుర' పాలనను అంతం చేసి, ప్రజా పరిపాలనను తెచ్చుకున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. "మంచి ఉన్నంత కాలమే మర్యాద ఉంటుంది.. అది లేనప్పుడు యుద్ధం చేయాల్సిందే" అని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, పేదల ఇళ్ల కంటే దొరల ఇళ్లకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. కనీసం హాస్టల్ విద్యార్థులకు సరిగ్గా అన్నం పెట్టలేని వారు నేడు కబుర్లు చెబుతున్నారని, అలాంటి వారిని నమ్మవద్దని కోరారు.పార్టీ రంగులు చూడబోం పేదరికమే ప్రామాణికం?సొంతింటి కల నెరవేర్చే విషయంలో రాజకీయాలకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. "మీరు ఏ పార్టీకి ఓటు వేశారనేది నాకు అనవసరం. మీరు అర్హులైన పేదవాళ్లయితే చాలు.. పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతాం" అని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టామని, వచ్చే ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ చేస్తామని వెల్లడించారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖునే జీతాలు వంటి వాటితో నేడు ప్రతి ఇల్లూ సంతోషంగా ఉందన్నారు.?ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక మేటి (రోల్ మోడల్) మున్సిపాలిటీగా తీర్చిదిద్దే బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ సమస్యలన్నీ తీరుస్తాను. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ పనులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాను" అని భరోసా ఇచ్చారు. మాటలు చెప్పే వారిని కాకుండా, పని చేసే వారిని గుర్తించాలని ప్రజలను కోరారు.?ఈ నెల 11న జరిగే ఎన్నికల్లో ప్రత్యర్థులకు డిపాజిట్లు రాకుండా బుద్ధి చెప్పాలని మంత్రి పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల బిక్షం (10వ వార్డు), పేరం వెంకటలక్ష్మి (11వ వార్డు), నూకల రామ్మోహన్ రెడ్డి (28వ వార్డు), వెంపటి ఉమ (29వ వార్డు), కొట్టం శిరీష (30వ వార్డు)లను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

# సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
**హనుమకొండ జిల్లా భీమారంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సామాజిక న్యాయ దినోత్సవం**
**ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్**

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర): ప్రతి సామాజిక వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారంలో ఉన్న ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం( ధర్మసాగర్ )లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యా సంస్థలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. వెనుకబడిన, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, విద్యా కార్యక్రమాలను




సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. బాలికలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని అన్నారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించిన తర్వాతనే బాలికలు వివాహం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులతో సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, హసన్ పర్తి తహసిల్దార్ కిరణ్ కుమార్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సంపూర్ణ, వసతి గృహ వార్డెన్ ప్రియాంక, అధ్యాపకులు, కళాశాల వసతిగృహం విద్యార్థినులు పాల్గొన్నారు.

# అధికారంలోకి వచ్చి రెండేళ్లైన నా అక్రమాలుకబ్జాలు నిరుపణ చేయాలేదు

## -- కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైన ఇప్పటి వరకు నాపై చేసిన తప్పుడు ప్రచారాన్ని నిరూపణ చేయాలేక పోయారని మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం మహబూబ్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ నాయకులు.కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి. పార్టీ కోసం కట్టుబడి ఉన్నవారికి టికెట్స్ ఇచ్చాం,గత ఎన్నికల్లో తప్పుడు ప్రచారం చేసి గెలిచారు.కబ్జాలు చేశామని ప్రచారం చేసారు.అధికారంలోకి వచ్చి రెండున్నర యేండ్లు ఐన ఇప్పటి వరకు నిరూపణ చేయలేదు ,వార్డులో గతంలో చేసిన అభివృద్ధి పనులు పూర్తి చేయడం లేదు.. మీ డివిజన్ పరిధిలో కూడా పెద్దగా అభివృద్ధి పనులు జరుగలేదు. హైదరాబాద్ కు వైద్యం కోసం అత్యవసరంగా వెళ్లే సమయంలో అప్పనపల్లి రైల్వే గేట్ ఎంతో మంది ప్రాణాలు వదిలారు..నేను ఏమ్మెల్యే ఐన తరువాత రెండు బ్రిడ్జిలు పూర్తి చేసినం..వందల ప్రాణాలు నిలిచాయి. మల్ల ముఖ్యమంత్రి కెసిఆర్ ఐతారు..వచ్చే ప్రభుత్వం ఎతీం మాత్రమే..మల్లి డివిజన్ లను



పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం ,రెండేండ్ల కాంగ్రెస్ పాలనలో మహబూబ్ నగర్ వెనక్కి పోయింది..మేయర్ బీ ఆర్ ఎస్ కు ఇస్తే మహబూబ్ నగరాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళతాం . మున్సిపల్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించేందుకు కష్టపడి పని చేయాలన్నారు. పుర ఎన్నికల పరిశీలకులు అలీ మస్కతి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఇంతియాజ్, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, డీసీసీబీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో బీజేపీకి పవన్ మద్దతు ప్రచారం కూడా




హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ తమకు మద్దతు ప్రకటించారని.. ప్రచారం కూడా చేస్తారని రామచంద్రరావు, కిషన్ రెడ్డి ప్రకటించారు. పవన్ తో భేటీ తర్వాత మంగళవారం అర్ధరాత్రి ఈ ప్రకటన చేశారు. నిజానికి జనసేన పార్టీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించి, క్షేత్రస్థాయిలో ప్రచారానికి సిద్ధమవుతున్న వేళ బీజేపీ నేత రామచంద్రరావు , కిషన్ రెడ్డిపవన్ కల్యాణ్‌ను కలవడం, ఆ వెంటనే పవన్ తమకు మద్దతు ప్రకటించారని స్టేట్‌మెంట్ ఇవ్వడం జనసేన వర్గాలను విస్మయానికి గురిచేస్తోందివాస్తవానికి, ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే పొత్తుల గురించి బీజేపీ ఎలాంటి చొరవ తీసుకోలేదు. ఇప్పుడు జనసేన నాయకులు, కార్యకర్తలు నామినేషన్లు వేసి గెలుపు కోసం పోరాడుతున్న తరుణంలో, అకస్మాత్తుగా పవన్ మాకే మద్దతు అని బీజేపీ ప్రకటించుకోవడం జనసేన ఉనికిని ప్రశ్నార్థకం చేసేలా ఉంది.పవన్‌ను మొహమాట పెడుతున్న బీజేపీపొత్తు లేకుండా పవన్ కల్యాణ్ బీజేపీ కోసం ప్రచారం చేయడం అంటే, తన సొంత పార్టీ అభ్యర్థులకు ఇబ్బందికరం అవుతుంది క్షేత్రస్థాయిలో జనసేన గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను కాదని, పవన్ మరో పార్టీ కోసం ప్రచారం చేస్తే అది పార్టీ కేడర్‌లో తీవ్ర గందరగోళానికి దారితీస్తుంది. సొంత పార్టీ నేతలు బరిలో ఉన్నప్పుడు, అధినేతగా వారిని గెలిపించుకోవాల్సిన బాధ్యత పవన్‌పై ఉంటుందికానీ బీజేపీ నేతలు మాత్రం పవన్‌ను ఒక ధర్మసంకటంలోకి నెట్టేలా వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.అధికారికంగా ప్రకటించని పవన్‌రామచంద్రరావు, కిషన్ రెడ్డి భేటీలు, ఆ తర్వాత బీజేపీ ప్రకటనపై జనసేన పార్టీ లేదా పవన్ కల్యాణ్ ఇంత వరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. అందుకే బీజేపీ నేతల ఏకపక్ష ప్రకటనలు జనసేనకు రాజకీయంగా ఇబ్బందికరంగా మారాయి. మద్దతు అనేది పవన్ కల్యాణ్ స్వయంగా ప్రకటించాలి తప్ప, బీజేపీ నేతలు తమకు తాముగా చెప్పుకోవడం పద్ధతి కాదని జనసైనికులు అంటున్నారు. జనసేన బలం ఉన్న చోట ఆ ఓట్లను కొల్లగొట్టడానికి బీజేపీ ఆడుతున్న మైండ్ గేమ్ ఇదని, ఇది పవన్‌ను ఇబ్బంది పెట్టడమే కాకుండా జనసేన రాజకీయ భవిష్యత్తును దెబ్బతీసే కుట్ర అని వారు అనుమానిస్తున్నారు.బరిలో నిలిచిన జనసేన అభ్యర్థుల పరిస్థితి ఏమిటిఇప్పటికిప్పుడు పొత్తులు ఖరారు చేసుకునే అవకాశం లేదు. ఎందుకంటే నామినేషన్ల ఉపసంహరణ గడువు కూడా ముగిసిపోయింది మరో వారంలో పోలింగ్ ఉంది. ఒకవేళ పవన్ కల్యాణ్ నిజంగానే మద్దతు ఇస్తే, మరి బరిలో ఉన్న జనసేన అభ్యర్థుల పరిస్థితి ఏమిటి? వారిని విరమించుకోమని చెప్తారా? లేక వారిని కాదని బీజేపీకి ఓటు వేయమని పవన్ అడుగుతారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. బీజేపీ తన స్వార్థం కోసం పవన్ ఇమేజ్‌ను వాడుకోవాలని చూస్తోంది తప్ప, జనసేనను ఒక భాగస్వామిగా గౌరవించడం లేదనే సంకేతాలు ఈ పరిణామాల ద్వారా వెళ్తున్నాయి. ఇది అంతిమంగా జనసేన అభ్యర్థుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసే అంశమే. ఈ అంశంలో తెలంగాణలో జనసేన పార్టీ తరపున నిలబడిన వారికి రామ్ తాళ్లూరి వైపు నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# వనపర్తి జిల్లాను రద్దు చేస్తానన్న రేవంత్ రెడ్డి కి ఓట్లు వేస్తారా జిల్లాను తెచ్చిన కెసిఆర్ పార్టీకి ఓట్లు వేస్తారా

**వనపర్తి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి**
**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**
**మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో నిరంజన్ రెడ్డి**

వనపర్తి ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి జిల్లా లో భాగంగా వనపర్తి ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ కు ఓట్లు వేస్తారా వనపర్తి జిల్లాను రద్దు చేసే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తారా అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుధవారం ప్రచారంలో భాగంగా ఓట్లను అడిగారు. గాంధీచౌక్ నందు 3,4,15,16,17వార్డుల బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు ఇమ్రాన్,సిరిగిరిమన్నెం, సుజాత, అయేషా, బాలరాజు తరపున కార్నర్ మీటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా 24గంటలు నీళ్లు ఇచ్చామని,మురికి కూపంగా ఉన్న నల్లచెరువు,కందకాన్ని వినియోగంలోకి తెచ్చి ఆధునీకరణ చేశామని అన్నారు. పాత పట్టణం అభివృద్ధి చెందాలని ఆర్.టి.ఏ కార్యాలయం,మాత శిశు సంక్షేమ కేంద్రం, క్రిటికల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేశామని మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా నిలిస్తే మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,తులం బంగారం,కె.సి.ఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు, ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా బకాయిలు చెలించేకే ఓట్లు వేస్తామని కాంగ్రెస్ పార్టీని నిలదీయాలని పిలుపునిచ్చారు.నిజమైన అభివృద్ధికి విధ్వంస పాలనకు మధ్యపోటీ.ప్రజల ఆత్మబంధువు నిరంజన్ రెడ్డికి అండగా నిలవాలి.స్వామి గౌడ్ మాజీ శాసన మండలి చైర్మన్.ఉద్యమ నాయకునిగా అనేక సార్లు వనపర్తి వచ్చాను ఆరోజు పట్టణ పరిస్థితి ఏమిటి నిరంజన్ రెడ్డి హయాములో అభివృద్ధి అయిన పట్టణ పరిస్థితి ఏమిటో బేరీజు వేసుకొని ప్రజలు విజ్ఞతతో ఓటు వేయాలని అన్నారు. రోడ్ల విస్తరణ,మార్కెట్ సముదాయం,మహిళా అగ్రికల్చర్ కళాశాల,జిల్లా ఏర్పాటు, ఐ.టి.టవర్,జె. ఎన్.టి.యు కలశాల వంటి పథకాలు తెచ్చిన ఘనత నిరంజన్ రెడ్డి దని కొనియాడారు. 10ఏండ్లలో అనితర సాధ్యమైన అభివృద్ధి సాధించారని కాబట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ బి.లక్ష్మయ్య,పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,వేణు గోపాల్,గంధం. బాలపీరు, గులాం ఖాదర్ ఖాన్,బొబ్బిలి. ప్రేమ్ కుమార్,నీలస్వామి,చిట్యాల.రాముసయ్యద్.జమీల్,సూర్యవంశం.గిరి,జోహెబ్ హుస్సేన్,మంద.రాము తదితరులు ఉన్నారు.

# నేడే చీకర్లపల్లి రైతులు భూముల రీ సర్వే

## -- తాసిల్దార్ కిష్ట్యా నాయక్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో జనవరి 31 విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 5వ తేదీ నుంచి హన్వాడ మండల పరిధిలోని చీకర్లపల్లి లో రైతుల భూములను రీ సర్వే చేపట్టినట్లు హన్వాడ తాసిల్దార్ కిష్ట్యానాయక్ బుధవారం తెలి పారు. ఈ సర్వేను ల్యాండ్ కమిషనర్ , ల్యాండ్ అసిస్టెంట్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే చేపట్టినట్లు తెలిపారు.సర్వే పూర్తి చేసిన తర్వాత మార్చి 2న చీకర్లపల్లి రైతులతో వేపూరు గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని , రైతులు రీసర్వే కు సహకరించాలని కోరారు.

# టికెట్ల కేటాయింపులో అవకాశం రాని వారికి సముచితస్థానం కల్పిస్తాం

## – డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్




కార్పొరేషన్లో టికెట్ల కేటాయింపులో అవకాశాలు రాని వారికి సముచిత స్థానం కల్పిస్తునట్లు డీసీసీ అధ్యక్షులు అంగంపల్లి సంజీవ్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మొత్తం 60 డివిజన్లలో 52 సీట్లను ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కేటాయించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈమేరకు సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. చాలా మంది పార్టీ సీనియర్లకు అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. కాని కొంతమంది సీనియర్లకు టికెట్లు ఇవ్వలేకపోయామని తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో చాలా మంది పార్టీలో చేరినప్పుడూ టికెట్లు ఇస్తామని వాగ్దానం చేశామని, అందువల్ల వారికి ఇవ్వడం జరిగిందన్నారు. టికెట్లు రాని వారికి రాబోయే రోజుల్లో మంచిస్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. టికెట్ ఆశించి దక్కకపోవడంతో చాలా మంది పోటీల్లో ఉన్నారని, రెబల్స్ నిలబడ్డవారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పాటుపడాలని కోరారు. రెబల్స్ పోటీచేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ 50కిపైగా డివిజన్లలో గెలుపొందేలా ప్రజలు పార్టీకి మద్దతుగా నిలిచి విజయాన్ని అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, నాయకులు చంద్రకుమార్ గౌడ్, రిటైర్డ్ ఉద్యోగ సంఘాల నాయకులు అంజయ్య చారి, బాలకిషన్, గట్టు వెంకటరెడ్డి, గౌస్ పాష, చెన్న కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ లో మిర్చికి ఆల్ టైం రికార్డు ధర



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)వరంగల్ టౌన్ : వరంగల్ ఏనుమాములవ్యవసాయ మార్కెట్ లో లో మిర్చికి ఆల్ టైమ్ రికార్డు ధర నమోదైంది. వండర్ హాట్ మిర్చి ధర క్వింటాల్ కు రూ.37,100గా రికార్డు స్థాయిలో పలికింది. బుధవారం రైతులు మార్కెట్ కు తీసుకువచ్చిన మిర్చికి ఈ ధర వచ్చింది. గత నెల రోజులుగా రైతులు తీసుకువస్తున్న మిర్చికి ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. తేజ మిర్చి రూ.19,000 నుంచి రూ.20,000 క్వింటాలు వరకు పలుకుతోంది. వండర్ హాట్ మిర్చి ధర క్వింటాల్ కు రూ .30,000 నుండి రూ .37,000 వరకు,దేశీ రకం మిర్చికి క్వింటాలు రూ.35,000 నుంచి రూ.41,000 వరకు ధర లభిస్తోంది. ఈ ఏడాది మిర్చి విస్తీర్ణం తగ్గడం వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా మిర్చికి ధరలు పెరుగుతున్నాయని వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం తెలిపారు.

# అవగాహనే క్యాన్సర్ కు నివారణ




ఖమ్మం ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)వ్యక్తిగత ఆరోగ్యంపట్ల శ్రద్ధ, పోషకాహారం పై అవగాహన తో క్యాన్సర్ వ్యాధిని నివారించవచ్చునని కూసుమంచి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఈ.సాయికుమార్ అన్నారు.బుధవారంనాడు ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో భాగ్య హెల్త్ క్లబ్ -జువాలజి విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసినలిక్యాన్సర్ వ్యాధినివారణ-అవగాహనలి అనే అంశంపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన చైతన్యాన్ని కల్పించారు.భారతదేశంలో క్యాన్సర్ నానాటికీ విస్తరిస్తోందని, అయినప్పటికీ అవగాహన , అప్రమత్తతో నివారించడానికి అనేక మార్గాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈసంవత్సరం క్యాన్సర్ దినోత్సవ థీం ప్రామాణికమైన, ఫలితమిచ్చే వైపు అడుగులు వేయమని దేశాలకు సూచిస్తుందని వెల్లడించారు.మనదేశంలో ఇప్పటికే శక్తివంతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.స్త్రీ, పురుషులలో వచ్చే క్యాన్సర్ రకాల గురించి విపులంగా విద్యార్థులు కు వివరించారు.బలవర్ధక ఆహారం, మానసిక ధృడత్వం, సరియైన సమయంలో చికిత్స, డాక్టర్లసూచనలు, సలహాలు మందులతో రోగి వ్యాప్తి ని నివారించవచ్చునని తెలిపారు.విద్యార్థులు తమవంతు బాధ్యతగా అవగాహన తో సామాజిక కార్యాచరణ వైపు ముందు కు సాగాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, భాగ్య హెల్త్ క్లబ్ కన్వీనర్ బి.వెంకటేశ్వర్లు,జువాలజి విభాగాధిపతి డా.చెంచురత్నయ్య,ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.ఎం.సునంద, అధ్యాపకులు డా.బి.కవిత,డా.జె. అనితకుమారి, డా.ఎం.శ్రీనివాసశరీన్, వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# రాజ్యాంగ పరిరక్షణకు మనువుతో కాంతాబాయి పోరాటం!





అంబేద్కర్ స్నేహితుడు, ప్రఖ్యాత సంస్కృత పండితుడు గంగాధర నీల కంఠ సహస్ర బుద్ధి – మనుస్మృతిని తగలబెట్టాలని ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. దాన్నే డా. బి.ఆర్. అంబేద్కర్ ఆచరించి చూపాడు. "మనువు చాతుర్వర్ణ్యాన్ని సృష్టించడం వల్ల శ్రమ విభజన చేయలేదు. కుల విభజన చేశాడు" – అని అన్నాడు. అదే విషయం తన 'ఫిలాసఫీ ఆఫ్ హిందూయిజం'లో రాశాడు. 'అబా అషన్ ఆఫ్ కాస్ట్' హూ వర్ ద శూద్రాస్?' వంటి పుస్తకాలలో కూడా తను మనుస్మృతిని ఎందుకు వ్యతిరేకిస్తున్నాడో అన్నది వివరించాడు. 1927 డిసెంబర్ 25న మహద్‌లో అంబేద్కర్ మనుస్మృతిని తగులబెట్టి ఈ దేశ ప్రజలకు ఒక గొప్ప సందేశమిచ్చాడు. లోగడ రాజ్యాంగాన్ని వ్యతిరేకించేవారు దేశంలో అక్కడక్కడా ఉండే వారు. రాను రాను వారు బలం పెంచుకుని, ప్రస్తుతం అధికారంలోకి వచ్చారు. రిజర్వేషన్ విధానాన్ని నిరసిస్తూ ఒక సంస్థ ప్రతినిధులు ఢిల్లీలో రాజ్యాంగ ప్రతిని 2018లో దహనం చేశారు. దానికి సంబంధించిన వార్తలు, వీడియోలు దేశంలో దావానలంగా వ్యాపించాయి. ఫలితంగా తీవ్రమైన ప్రతిస్పందనలు కనిపించాయి. ఆ ఘటనకు సంబంధించి పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వీటన్నిటి ప్రభావంతో ప్రతి వీధిలో, ప్రతి ఇంట్లో ఆ విషయం చర్చకు వచ్చింది. రాజ్యాంగాన్ని రద్దు చేసి, మనుస్మృతిని ఆచరణలోకి తేవాలని ఉవ్విళూరుతున్న పాలకుల కనుసన్నల్లోనే ఆ దురాగతం జరిగి ఉంటుంది.

రాజ్యాంగ ప్రతిని దహనం చేసిన విషయం దేశవ్యాప్తంగా మాట్లాడు కుంటున్న సమయంలో ఒక క్లాస్ వన్ ఆఫీసర్ ఇంట్లో ఆయన భార్య , పనిమనిషితో మాట్లాడుతూ " మీ రాజ్యాంగాన్ని తగులబెట్టారేటమ్మా!' అని అంది. ఆర్థిక పరిస్థితులు బాగులేక ఆ మహిళ ఇళ్లల్లో అంట్లు తోముతూ ఉంది కానీ, ఆ పనిమనిషికి ఆ విషయం ముందే తెలుసు. వెంటనే స్పందించింది కూడా ! 'అదేంటి మేడమ్ అలా అంటారూ? మా రాజ్యాంగమేమిటీ? అది మన అందరి రాజ్యాంగం'. ఈ దేశ రాజ్యాంగం!! – అని బదులిచ్చింది. ఒక పనిమనిషి ఇంత చైతన్యవంతంగా జవాబివ్వడం ఇంటి యజమానురాలు ఊహించలేక బిత్తర పోయింది. ఇంతలో పని మనిషి మరోమాట కూడా అంది. మీవారు పెద్ద ఆఫీసర్ కదా మేడమ్.. మరి ఆ సారు రాజ్యాంగం ప్రకారమే డ్యూటీ చేస్తున్నారు కదా?" అని !

ఆ పనిమనిషి పేరు కాంతాబాయి ఆహీరే. మహారాష్ట్ర ఔరంగాబాద్ నివాసి. ఔరంగాబాద్ పేరు మార్చి ఇటీవల శంభాజీనగర్‌గా పిలుస్తున్న సంగతి మనకు తెలిసిందే. పెద్దగా చదువుకోకపోయినా, గొప్ప సామాజిక చైతన్యం ఉన్న మహిళ కాంతాబాయి. నిమ్న వర్గాల వారిని.. ముఖ్యంగా క్ష్మలను అతినీచంగా పరిగణించే మనుధర్మ శాస్త్రన్ని అంబేద్కర్ దహనం చేశారని ఆమెకు తెలుసు. అలాగే, మనుధర్మ శాస్త్రనికి రూపమిచ్చిన వాడు మనువు అనీ, అతని విగ్రహం జైపూర్‌లోని రాజస్థాన్ హైకోర్టు ప్రాంగణంలో మనువాదులు ప్రతిష్ఠించుకున్నారనీ ఆమె తెలుసుకుంది. అలాంటి వాడి విగ్రహం హైకోర్టు ఆవరణలో పెట్టుకోవడమేమిటీ? అని బాధపడింది. తనేమైనా చేయగలదా? అని ఆలోచించింది. జైపూర్ వెళ్ళి.. ఏదో విధంగా ఆ మనువు విగ్రహం బద్దలు కొట్టి వస్తే ఎలా ఉంటుంది ? అని అనుకుంది. అలా బద్దలు కొట్టి రావాలన్న కాంక్ష కాంతాబాయిలో రోజు రోజుకూ బలపడింది. అయితే ఆమె ఆస్థిపాస్థులు లేని నిరుపేద. జీవనం సాగించుకోవడానికి అగరుబత్తులు తయారు చేస్తున్నది. ఒక్కోసారి ఆ వ్యాపారం మందగించినపుడు గత్యంతరం లేక ఇళ్లలో పనిమనిషిగా కుదురుకుంటుంది. ఒక్కోసారి పొలం పనులకు, తోట పనులకు కూడా కూలికి వెళుతుంది.

కాంతాబాయికి మనసు కలిసిన ఒక స్నేహితురాలు ఉంది. ఆమెపేరు శీలా బాయి. నిర్మాణ రంగంలో పని చేసే కార్మికురాలు. ఒక్కోసారి ఆమె సీజన్లో కర్నాటకు వెళ్ళి, అక్కడ చెరకు పంట కోసి, డబ్బులు సంపాదించుకుంటుంది. కాంతాబాయి అహిరే మనువు విగ్రహం సంగతి శీలాబాయికి చెప్పి, తనతో పాటు జైపూర్‌కు ప్రయాణం చేయించింది. శీలా బాయి కూడా అంబేద్కర్ వాది కావడం మూలాన, విషయం అర్థం చేసుకుని బయలుదేరింది. అయితే వీరు ప్రయాణపు ఖర్చులు తిండి ఖర్చులు భరిస్తూ శంభాజీ నగర్ నుండి జైపూర్ వెళ్లి రావడం చాలా కష్టమైన పనే. అందుకే కాంతాబాయి తెలిసిన వారిదగ్గర ఇరవైవేలు వడ్డీకి తీసుకుంది. ఇద్దరు స్నేహితురాళ్లు కలిసి ఒక ప్యాసింజర్ రైలు పట్టుకున్నారు. రెండు రోజులు రైల్లో గడిపి, మూడో రోజు జైపూర్ చేరుకున్నారు. అక్కడ అడుక్కుంటూ అడుక్కుంటూ హైకోర్టు ఎక్కడ ఉందో తెలుసుకుంటూ× చివరికి అక్కడికి చేరుకున్నారు. మనుస్మృతి మహిళలకు వ్యతిరేకం గనుక, అక్కడి హైకోర్టు ఆవరణలో ఉన్న మనువు విగ్రహాన్ని కూల్చేయాలని వచ్చారు. అయితే, అక్కడ మరో సమస్య ఎదురైంది. విగ్రహం పగల కొట్టే సాధనాలు వెంట లేవు. రాళ్లతో కొట్టి ప్రయత్నించారు. శక్తి చాలలేదు. పని జరగలేదు. ఆ పని ఇక తమతో కాదని ఓ చోట కుప్పకూలిపోయారు. వచ్చినందుకు ఏదో ఒకటి చేసి పోవాలి కదా ! అని బాగా ఆలోచించారు. ధ్వంసం చేయలేకపోతే పోయింది. ఆ మనువు విగ్రహం ముఖాన ఇంత నల్ల రంగైనా పూసిపోదామని నిశ్చయించుకున్నారు. నగరానికి కొత్త. ఏది ఎక్కడ దొరుకుతుందో తెలియదు. షాపులన్నీ వెతికి వెతికి, నల్లరంగు డబ్బా కొనుక్కొచ్చారు. ఇద్దరూ కలిసి ఎలాగోలా మనువు విగ్రహానికి నల్లరంగు పూశారు. శతాబ్దాలుగా భారతీయ సమాజాన్ని వెనక్కి నడిపించిన వాడికి ఇద్దరు మహిళలు తగిన శాస్తి చేశారు. విద్యావంతులు ధైర్యంగా చేయలేని పనిని ఇద్దరు మహిళా కూలీలు చేశారు. వారి సంకల్ప బలం గొప్పది. వారు చేసింది సింబాలిక్‌గా ఒక నిరసన మాత్రమే. అయితేనేం, మహామహా మేధావులనే ఆలోచనలో పడేసింది. నిశ్శబ్దంగా రంగు పూసి వెళితే గొడవ అయ్యేది కాదేమో కానీ, వారు విగ్రహం దగ్గరే నిలబడి రాజ్యాంగం వర్ధిల్లాలి అని నినాదాలివ్వడం ప్రారంభించారు. దాంతో కోర్టులోని లాయర్లు, మెయిన్‌రోడ్డున నడిచే స్థానికులూ వచ్చి చుట్టు ముట్టారు. ఆ గుంపులో నుంచి కొందరు మనువాదులు ముందుకొచ్చి, విషయం గ్రహించి వారి మీద దాడి చేశారు. ఇంతా జరుగుతూ ఉంటే పోలీసుల కంటబడకుండా ఎలా ఉంటుంది? వాళ్లు రంగప్రవేశం చేసి, మహిళలిద్దరినీ తీసుకెళ్లి కోర్టు ముందు హాజరుపరిచారు. తర్వాత ఆరురోజులు పోలీసు కస్టడీలో ఉంచారు. తర్వాత మరో పందొమ్మిది రోజులు జైల్లో పెట్టారు. పేద మహిళలన్నది చూడలేదు. అంబేద్కర్ వాదులమని చెప్పుకున్నా వినలేదు. చావ బాదుతూ జైల్లో పనులన్నీ చేయించుకున్నారు. ఊడ్చేపని, గిన్నెలు తోమేపని వారికి ఇక్కడ కూడా తప్పలేదు. అయినా ఆ మహిళలు దెబ్బలకు భయపడలేదు. పనులకు వెరవలేదు. అసలు తమ తమ ఇళ్ల గురించీ, కుటుంబాల గురించి కూడా ఆలోచించలేదు. దేశం రాజ్యాంగం మీద నడుస్తూ ఉంటే, మనువు విగ్రహం న్యాయస్థానం ఆవరణలో ఎందుకూ? దాన్ని వెంటనే అక్కడి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకూ వారి డిమాండ్ బలం పుంజుకుంది. కాంతాబాయి, శీలా బాయి జైలులో ఉన్నప్పుడు కొంత మంది లాయర్లు వచ్చి సంప్రదించారు. అనుమతిస్తే తాము వారి తరఫున వాదిస్తామన్నారు. కాంతాబాయికి ఎవరిమీదా నమ్మకం కుదరలేదు. చివరకు బాబురావు బైర్వా అనే స్థానిక జైపూర్ న్యాయవాది వచ్చి సంప్రదించారు.తను అంబేద్కర్ వాదినని, జై భీమ్ మద్దతుదారుడినని పరిచయం చేసుకున్నాడు. ఆయన మాటతీరులో అంకితభావం, నిబద్ధత కాంతా బాయి అహరే పసిగట్టింది. ఆయనను అనుమతిం చింది. బాబురావు తన శక్తి మేరకు వాదించి బెయిల్ ఇప్పించాడు.

జైలు నుంచి బయటపడ్డారే గాని, తిరిగి వారి ఇళ్లకు శంభాజీనగర్ వెళ్లడానికి వారి దగ్గర డబ్బు లేదు. తిండి తినడానికి, ప్రయాణపు ఖర్చులకు డబ్బు కావాలి. గత్యంతరం లేక ఎవరి సలహా ప్రకారమో అజ్మీర్ వెళ్లారు. ఎందుకంటే, అది దగ్గర .. రెండున్నర గంటల్లో అక్కడికి చేరుకోవచ్చు. పైగా అక్కడి తోటల్లో పనులు దొరుకుతాయని తెలిసింది. ఆ రకంగా ఆ స్నేహితురాల్లిద్దరూ అక్కడ ఎనిమిది రోజులు గడిపారు. తోటపని చేస్తూ, హోటళ్లలో గిన్నెలు శుభ్రం చేస్తూ కొన్ని డబ్బులు సంపాయించుకున్నారు. చివరికి ఎలాగో ఇంటికి చేరారు. కాంతాబాయి జీవన పోరాటం మరో మలుపు తీసుకుంది. ఎందుకంటే, ఆమె ఇల్లూ, కుటుంబమూ ఉండాల్సి చోట ఉండాల్సిన విధంగా లేవు. ఇల్లు లేదు. కుటుంబం వీధిన పడింది. మనువాదానికి వ్యతిరేకంగా కాంతాబాయి పోరాటానికి సంబంధించిన వార్తలు, ఫొటోలు పత్రికల్లో అచ్చుకావడం, వీడియోలు ప్రచారం కావడం వల్ల, వారి ఇంటి యజమాని కాంతాబాయి కుటుంబాన్ని ఖాళీ చేయించి వీధిన పడేశాడు.

"ఎందుకు అలా చేశావని?" కాంతాబాయి ఇంటి యజమానిని నిలదీస్తే " నువ్వు ఒక ప్రమాదకరమైన మహిళవని అందరికీ తెలిసిపోయింది. మిమల్ని నేనెలా ఇంట్లో పెట్టుకోగలను? నా ఇల్లు. నా ఇష్టం. వెళ్లు. వెళ్లు" అని ఈసడించుకున్నాడు. ముందు కొన్ని రోజులు తెలిసిన వారి ఆశ్రయం పొంది, తర్వాత బంధువుల ఇళ్లలో గడిపి, కాస్త కుదురుకుని, మరో ఇల్లు అద్దెకు తీసుకుని, కాంతాబాయి కుటుంబం మళ్లీ స్థిరపడింది. ఇన్ని కష్టాలూ మనువుతో చేసిన పోరాట ఫలితమే ! ఈ సంఘటన జరిగి ఎళ్ళకేళు ళ గడిచిపోతున్నా మనువు విగ్రహం కాంతాబాయిని వెంటాడుతూనే ఉంది. జైపూర్ హైకోర్టు ప్రాంగణంలో మనువు విగ్రహాన్ని 1989లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో అక్కడ ఉన్న లాయర్లలో ఎక్కువ మంది ఉన్నత వర్గం వారు. సుందరీకరణ పేరుతో అనుమతులు సాధించుకున్నారు.మొట్ట మొదట, చట్టానికి రూపకల్పన చేసిన వాడు మనువు అని వారు భావించారు. అయితే..అప్పుడే 1989లో బీడ్‌పూర్ కోర్టు సమావేశమైంది. నలభై ఎనిమిది గంటల్లోగా మనువు విగ్రహాన్ని తొలగించాలని ఆదేశించారు కూడా ! కానీ ఫలితం శూన్యం. ఏమీ కాలేదు. ఆ విగ్రహం ఇప్పటికీ అక్కడ అలాగే ఉంది. అందువల్లనే కాంతాబాయి 2018లో పూనుకోవాల్సి వచ్చింది.

# కొత్త పార్టీల కాలం...

విజయవాడ,: ఏపీలో జాతీయ పార్టీల కంటే ప్రాంతీయ పార్టీల హవా నడుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని దశాబ్దాల కాలం ఏలింది. దానికి 1983లో బ్రేక్ పడింది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో ప్రాంతీయ పార్టీల హవా ప్రారంభం అయింది. కానీ 2014 వరకు ప్రాంతీయ పార్టీగా ఉన్న తెలుగుదేశం వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు పరిస్థితి ఉండేది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిజెపి, వామపక్షాలు, ఎంఐఎం రాజకీయం చేసేవి. తరువాత కెసిఆర్ నేతృత్వంలోని టిఆర్ఎస్ ఆవిర్భవించింది. చిరంజీవి నేతృత్వంలోని ప్రజారాజ్యం, జయప్రకాష్ నారాయణ నేతృత్వంలోని లోక్సత్తా.. ఇలా చాలా పార్టీలు వచ్చాయి. కానీ రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో జాతీయ పార్టీలు పక్కకు వెళ్లిపోయాయి. ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన, వైయస్సార్ కాంగ్రెస్, బిజెపి క్రియాశీలక పార్టీలు గా ఉన్నాయి. అయితే మరో మూడు ప్రాంతీయ పార్టీలు రానున్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే అంతటి స్పేస్ ఏపీ రాజకీయాల్లో ఉంటుందా? అనే ప్రశ్న మాత్రం వినిపిస్తోంది. కానీ అవసరాలు, ఆకాంక్షల కోసం మూడు పార్టీలు ఏర్పాటు అవుతాయని పొలిటికల్ వర్గాల్లో ఒక ప్రచారం ఉంది.. అయితే అది కేవలం ప్రచారమా? నిజంగా కార్యరూపం దాల్చే అవకాశం ఉందా? కాలమే నిర్ణయించనుంది.మాజీ ఐపీఎస్ అధికారి ఏపీ వెంకటేశ్వరరావు నూతన రాజకీయ పార్టీ కోసం సన్నాహాలు చేస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. ఐఏఎస్ అధికారిగా ఉన్న ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో తీవ్ర అన్యాయానికి గురయ్యారు. అంతకుముందు చంద్రబాబు ప్రభుత్వానికి ప్రయోజనం కల్పించేందుకు వైసిపికి దెబ్బ కొట్టారని జగన్ అనుమానించారు. అందుకే వైసిపి హయాంలో వెంకటేశ్వరరావును పక్కనపెట్టారు. చివరకు ప్రమోషన్ రోజునే పదవీ విరమణ చేసుకోవాల్సి వచ్చింది. అయితే తనకు నష్టపరిచిన జగన్మోహన్ రెడ్డి విషయంలో కూటమి ప్రభుత్వం మెతక వైఖరి ప్రదర్శిస్తోందని వెంకటేశ్వరరావు లో ఒక బాధ ఉంది. పైగా తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఆయన ప్రయత్నాలు చేశారని.. వర్కౌట్ కాలేదని ప్రచారం నడుస్తోంది. అందుకే సొంత పార్టీ ఏర్పాటు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా చంద్రబాబు అంటే ఇష్టపడని కమ్మ సామాజిక వర్గం నేతలు, బ్యూరోక్రాసివ్యవస్థలో పనిచేసిన మాజీ అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.మరోవైపు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త పార్టీ పెడతానని చాలా రోజుల కిందటే ప్రకటించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నెంబర్ 2 నేతగా ఎదిగిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వంతో పాటు రాజ్యసభ పదవిని సైతం వదులుకున్నారు. ఆయనకు కూటమి పార్టీలో ఛాన్స్ లేదు. బిజెపిలో చేరే విషయంలో టిడిపి నుంచి అభ్యంతరాలు ఉన్నాయి. అందుకే ఆయన ఇప్పుడు సొంత పార్టీ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా సొంత మీడియాను ఏర్పాటు చేసి తర్వాత పార్టీని ప్రారంభిస్తారని సమాచారం. జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని ఇష్టపడని రెడ్డి సామాజిక వర్గం నేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. మొత్తానికి అయితే ఇద్దరు అధినేతలను విభేదించే వారితో ఈ రెండు పార్టీల ఏర్పాటుకు రంగం సిద్ధం అవుతుండడం విశేషం.

# ప్రతి ఉద్యోగి బాబురావును ఆదర్శంగా తీసుకోవాలి





జయశంకర్ భూపాలపల్లి.ఫిబ్రవరి 4: సీపీఓ బాబూరావుకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జనవరి 31వ తేదీన పదవీ విరమణ చేసిన ముఖ్య ప్రణాళిక అధికారి బాబూరావుకపదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఈ

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబూరావు తన 37 సంవత్సరాల సుదీర్ఘ సేవా కాలంలో విధులలో నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణతో నిర్వహించి శాఖకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారని ప్రశంసించారు. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా ప్రణాళిక విభాగానికి విశేష సేవలు అందించారని తెలిపారు. విదుల నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం ప్రతి ఉద్యోగికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది సేవల ముగింపు కాదని, అనుభవంతో సమాజానికి మరింత దోహదపడే కొత్త అవకాశాలకు ఆరంభమని ఆయన అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆరోగ్యంగా, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవితాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు.

# ఒంటరితనమే విజయ రెడ్డి విషాదానికి కారణమా?

హైదరాబాద్, : హైదరాబాద్ చర్లపల్లిలో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ విజయ రెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన సమాజాన్ని ఉలిక్కిపడేలా చేసింది. అన్నీ ఉన్నా అనురాగం పంచే వారు దగ్గర లేరన్న ఆవేదన, ఒంటరితనం ఒక నిండు ప్రాణాన్ని, ఇద్దరు చిన్నారుల భవిష్యత్తును చిదిమేసింది.సాధారణంగా ఆత్మహత్యల వెనుక ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ కలహాలు లేదా తీవ్ర అనారోగ్యం వంటి కారణాలు కనిపిస్తాయి. కానీ, చర్లపల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయ రెడ్డి (40) తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన వీటన్నింటికీ భిన్నంగా కనిపిస్తోంది. విజయ రెడ్డి విద్యావంతురాలు, సమాజంలో మంచి గౌరవం ఉన్న వృత్తిలో ఉన్నారు. భర్త దుబాయ్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడ్డారు. ఆర్థికంగా ఎటువంటి లోటు లేదు. కానీ, ఆమె తీసుకున్న ఈ కఠిన నిర్ణయం ఇప్పుడు అనేక సామాజిక, మానసిక ప్రశ్నలను లేవనెత్తుతోంది.ప్రాథమిక దర్యాప్తు ప్రకారం, విజయ రెడ్డి ఆత్మహత్యకు ప్రధాన కారణం తీవ్రమైన ఒంటరితనం . భర్త విదేశాల్లో ఉండటం, పిల్లలు హాస్టల్‌లో ఉండి చదువుకోవడం వల్ల ఆమె ఇంట్లో ఒంటరిగా గడపాల్సి వచ్చేది. తల్లి ఉన్నా ఆవిడ వయసు మీద పడడంతో ఒంటరిననే భావన ఉండిపోయింది. గోడల మధ్య మౌనం, పలకరించే మనుషులు లేకపోవడం ఆమెను డిప్రెషన్‌లోకి నెట్టి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు. "అన్నీ ఉన్నా.. ఎవరూ లేరు" అనే భావన మనిషిని మానసికంగా కృంగదీస్తుంది. అది చివరకు ప్రాణాలు తీసుకునేంత తీవ్రమైన నిర్ణయానికి దారితీసింది.ఈ కేసులో అందరినీ కలిచివేస్తున్న అంశం.. ఇంటర్మీడియట్ చదువుతున్న ఇద్దరు పిల్లల మరణం. యుక్తవయసులో ఉన్న పిల్లలు తల్లి నిర్ణయాన్ని ఎందుకు అడ్డుకోలేకపోయారు? తల్లిపై ఉన్న అమితమైన ప్రేమా? లేక తల్లి మానసిక స్థితిని చూసి వారు కూడా భయపడ్డారా? హాస్టల్ నుండి వచ్చిన పిల్లలు తల్లి వేదనను గుర్తించలేకపోయారా? లేక తల్లి తన బాధను వారి ముందు కూడా



దాచిపెట్టిందా?సాధారణంగా తల్లులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్ని కష్టాలనైనా ఓర్చుకుంటారు. కానీ, ఇక్కడ తల్లి తనతో పాటు పిల్లలను కూడా తీసుకెళ్లాలని నిర్ణయించుకోవడం వెనుక "నేను లేకపోతే నా పిల్లలు అనాథలవుతారు, వారిని ఎవరు చూసుకుంటారు?" అనే అభద్రతా భావం ఉండి ఉండవచ్చు.ఈ ఘటన నేటి హై-ప్రొఫైల్ ఉద్యోగస్తుల జీవితాల్లోని చీకటి కోణాన్ని ఆవిష్కరిస్తోంది. టెక్నాలజీ పెరిగినా మనుషుల మధ్య నేరుగా మాట్లాడే సమయం తగ్గిపోయింది. వీడియో కాల్స్, మెసేజ్‌లు గుండె లోతుల్లోని బాధను తుడిచివేయలేవు. ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం వల్ల కష్టసుఖాలను పంచుకునే పెద్దలు ఇంట్లో ఉండటం లేదు. కెరీర్ రేసులో పడి మానసిక ఆరోగ్యాన్ని విస్మరించడం ప్రాణాంతకంగా మారుతోంది.దర్యాప్తు పూర్తి అయితే తప్ప ఈ మరణం వెనుక ఉన్న అసలైన చిక్కుముడులు విడిపోవు. అయితే, విజయ రెడ్డి మరణం సమాజానికి ఒక పెద్ద పాఠం. పక్క ఇంట్లో ఏం జరుగుతుందో తెలియని నగర జీవనంలో, మనుషుల మధ్య ఆత్మీయతలు పలచబడుతున్నాయి. ఒక వ్యక్తికి ఆర్థిక స్థిరత్వం కంటే కూడా 'ఎవరైనా నాకు తోడున్నారు' అనే భరోసా ముఖ్యం. "ఆత్మహత్య అనేది సమస్యకు పరిష్కారం కాదు, అది మరో వంద సమస్యలకు ఆరంభం."విజయ రెడ్డి తీసుకున్న నిర్ణయం ఆమె కుటుంబంలో తీరని శోకాన్ని మిగిల్చింది. తోటి మనుషుల బాధను గుర్తించడం, ఒంటరిగా ఉన్న వారికి అండగా నిలబడటం మనందరి బాధ్యత.

# సీ ఎం సభకు పట్టిష్ట ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి.ఫిబ్రవరి 4,: ఈ నెల 8వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలం చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో(రామప్ప కాలనీ ఎదురుగా) సీఎం సభ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కల్లెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఎస్పి సంకీర్త్ తో కలిసి 8వ తేదీన చెల్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రామప్ప కాలనీ ఎదురుగా ఉన్న స్థలంలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి పర్యటన



ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సంకీర్త్ కలిసి పరిశీలించారు.

# శివనామ స్మరణతో హోరెత్తిన కామారెడ్డిగూడ

## హనుమాన్ మందిర్ సమీపంలో శివ పూజ
## శివ స్వాముల భక్తి గీతాల ప్రతిధ్వని
## మహాశివవుని రుద్రాభిషేకం,అభిషేకాలు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ. బుధవారం వికారాబాద్ మండల పరిధిలోగల కామారెడ్డి గూడలో శివ స్వాములు శివ పూజా కైంకర్యాలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు మహిళలు చిన్నారులు శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహా శివునికి భక్తులు శివ స్వాములు మొక్కులు చెల్లించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివుని ఉపాసి0చు వారు ధన్యులు. కృత కృత్యులు. వారి జన్మ సఫలమగును. వారి కులము ఉద్ధరి0పబడును. సదాశివ, శివ అ0టూ శివనామమును జపి0చు వానిని చెదలు నిప్పును వలె, పాపములు స్పృశి0చజాలవు. ఓ శివా! నీకు నమస్కారము అని పలికే నోరు పాపములనన్నిటినీ పోగొట్టే పవిత్ర తీర్థము. ఎవనియ0దు అత్య0త శుభకరములగు శివనామము, విభూతి, రుద్రాక్షలు అనే మూడు ఉ0డునో, అట్టివాని దర్శన మాత్రముచేత త్రివేణీ స0గమములో స్నానము చేసిన ఫలము లభి0చును. వాని దర్శనము పాపములను పోగొట్టును. ఎవని లలాటముపై విభూతి లేదో, ఎవని శరీరమున0దు రుద్రాక్ష ధరి0పబడదో, ఎవని పలుకులు శివనామ భరితములు కావో అట్టి వానిని అధముని వలె త్యజి0చవలెను. శివనామము గ0గ వ0టిది. విభూతి యమున వ0టిది. రుద్రాక్ష సర్వపాపములను పోగొట్టే సరస్వతీ నది వ0టిది. శివ పూజలో కామారెడ్డి గూడ గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పిన్నలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన ప్రతి ఒక్కరి బాధ్యత

## జిల్లా ఎస్పీ డి.జానకి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర క్యాన్సర్ పై అవగాహన ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని జిల్లా ఎస్పీ డి జానకి అన్నారు. బుధవారంప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించడం, నివారణ, తొందరగా గుర్తింపు సరైన చికిత్సను ప్రోత్సహించడమే లక్ష్యంగా మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థుల క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన మారథాన్ నిర్వహించారు. ఈ మారథాన్ పిస్తా హౌస్ నుండి మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించబడగా, "వాక్ ఫర్ హోప్ అనే నినాదంతో ఈ కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ముఖ్య అతిథిగా విచ్చేసి మారథాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, క్యాన్సర్ అనేది ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ, సరైన అవగాహన, ఆరోగ్యకర జీవన విధానం, కాలానుగుణ పరీక్షల ద్వారా క్యాన్సర్‌ను తొలిదశలోనే గుర్తించి పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. పొగతాగడం, మద్యం సేవనం, అనారోగ్యకర ఆహార అలవాట్లు క్యాన్సర్‌కు ప్రధాన కారణాలుగా మారుతున్నాయని, యువత ఈ విషయంపై ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ప్రభుత్వ వైద్య



సంస్థలు క్యాన్సర్ చికిత్సకు అందిస్తున్న సదుపాయాలను ప్రజలు వినియోగించుకోవాలని, ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు, వైద్య విద్యార్థులు, మహబూబ్‌నగర్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. దాదాపు 800 మంది వైద్య విద్యార్థులు మరియు సిబ్బంది ఈ మారథాన్‌లో పాల్గొని క్యాన్సర్ అవగాహన సందేశాన్ని ప్రజలకు చేరవేశారు.

# సామాజిక న్యాయం వివక్ష లేని సమాజాన్ని నిర్మించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) : సామాజిక న్యాయం, వివక్ష లేని సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేటులోని సమావేశ మందిరంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటికీ సామాజికపరంగా, వివక్షతో కూడిన సమాజంలో మార్పు రావాలన్న సదుద్దేశంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4వ తేదీన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సమానత్వం, న్యాయం, గౌరవం కోసం నిలబడాలని, ఏ రూపంలోనైనా అన్యాయాన్ని ఎప్పుడూ సమర్థించవద్దని కలెక్టర్ సూచించారు. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఎన్నో విలువలతో కూడిన రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని, రాజ్యాంగ సూత్రాలను సమర్థిస్తూ న్యాయమైన, సామరస్య పూర్వకమైన, సాధికారత కలిగిన తెలంగాణ మరియు భారతదేశ కోసం కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, డిఆర్ఓ మంగీలాల్, ఆర్డీఓ వాసు చంద్ర, డిబిసిడిఓ మాధవ రెడ్డి లతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## జిల్లా ఎన్నికల పరిశీలములు జి. రవి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : ఎన్నికల నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా, సామరస్యంగాఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలములు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి , ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో



ఓటర్లందరికి బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# క్లాస్-4 హెల్త్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## రాష్ట్ర అధ్యక్షులు రామాంజనప్ప



అనంతపురం ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర): ఉమ్మడి అనంతపురం జిల్లాలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ హెల్త్ డిపార్ట్మెంట్ క్లాస్ -4 ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నాలుగో తరగతి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు హెచ్.రామాంజనప్ప పత్రకా ముఖంగా అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్త్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని వాపోయారు. ఈ కార్యాలయంలో సాంఘిక వివక్షత కారణంగా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలు గాలి తుఫానులా ఇంకా ఇంకా కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా చిరుద్యోగులైన తమరి న్యాయపరమైన సమస్యలను పరిష్కరించకపోతే వారి సామాజిక ఇతర ఉద్యోగ సంఘాలతో కలసిపోతామన్నారు. అదేవిధంగా అర్హులైన క్లాస్-4 ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఇటీవల సి.పి.యస్. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన డి.ఏ.అరియర్స్ ఇంకా పడని నిరుద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలని ఈ సందర్భంగా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే అర్హులైన మన జిల్లా ఉద్యోగుల ఇన్ సర్వీసు ట్రైనింగ్ కు సంబంధించి గతంలో వలే అన్యాయం జరగకుండా తగిన పరిష్కారం కోసం రాష్ట్ర ఉన్నతాధికారులతో సంప్రదించి త్వరితంగా తమరికి న్యాయం చేయించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.పెద్దన్న , ఉపాధ్యక్షులు టి.సురేఖ సి.కుల్లాయప్పలు, సంయుక్త కార్యదర్శి బి.బొమ్మక్క యస్.మంజులాదేవి ఉమామహేశ్వర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ యం.శివరాజ్ డి.అనంతదాసు, కోశాధికారి యం.సుధాకర్ తో పాటు ఆ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం




ఖమ్మం ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)కవిత డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామం నందు వారం రోజులపాటు కొనసాగే ఎన్. ఎస్ .ఎస్. శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గౌరవనీయులు ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ డిపిఓ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు ,యమ్ పి యూ పి యస్ సి పాఠశాల హెడ్ మాస్టర్ భాష్య , గ్రామ సర్పంచ్ ఎస్ నాగేశ్వరరావు , గ్రామ కార్యదర్శి పి జ్యోతి ,కవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్కే జానీ మియా , సిహెచ్ రాజేష్ గ్రామ పెద్దలు, విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాసరావు విద్యార్థులకు ఎక్కడ ఇటువంటి సమస్యలు ఉన్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ముందుగా స్పందించి తమ సేవలను సమాజానికి అందించాలని పేర్కొన్నారు .

# ప్రభుత్వ గురుకులాలకు పెరుగుతున్న ప్రజాదరణ

## సోషల్ జస్టిస్ డే వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర)పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు ఇచ్చే అతిపెద్ద బహుమతి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ సామాజిక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి కుల వివక్ష లేని సమాజంగా తెలంగాణలో నిర్మించే దిశగా ప్రభుత్వం సామాజిక ఆర్థిక సర్వేను విజయవంతంగా నిర్వహించి, రిపోర్టును ఫిబ్రవరి 4, 2025న అసెంబ్లీలో ప్రవేశ పెట్టిందని అన్నారు. కుల, మత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. గురుకులాల్లో చదివే పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్య అందించడం కోసం సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టిందని అన్నారు. సామాజిక న్యాయం ఉన్న సమాజాన్ని తయారు చేసేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తుందని అన్నారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వినియోగించుకుంటూ పిల్లలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం లక్షలు, కోట్ల రూపాయలు ఖర్చు చేసి మంచి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన డైట్, కాస్మొటిక్ ఛార్జీలు, ఇతర మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టిందని అన్నారు. ప్రభుత్వ గురుకులాలకు ప్రజల నుంచి మంచి డిమాండ్ ఉందని అన్నారు. మంచి విద్యాసంస్థల్లో నేడు పిల్లలు చదువుతున్నా రని, అనేక ప్రైవేట్ పాఠశాలల కంటే మెరుగైన ల్యాబ్, క్రీడలు ఆడేందుకు వసతులు మన గురుకులాల వద్ద ఉన్నాయని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థాయికి చేరుకోవడమే తల్లిదండ్రులకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి అవుతుందని, భవిష్యత్తులో ఎట్టి పరిస్థితుల్లో రిగ్రెట్ ఫీల్ కాకుండా ఉండాలని అన్నారు. చదువు, క్రీడలు, మనం చేసే పనిలో పిల్లలు తమ ఎనర్జీనీ 100 శాతం అందించాలని అన్నారు. విజయం వెంటనే రాదని, అనేక ఓటములు, అడ్డంకులను అధిగమిస్తేనే మంచి విజయం సాధ్యం అవుతుందని అన్నారు. రాబోయే 10, ఇంటర్ పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఎర్రుపాలెం మండల తహసీల్దారు ఉషా శారద , ఎంపిడివో బి. సురేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొలుసు మోహన్ యాదవ్ నియామకం



గన్నవరం, ఫిబ్రవరి 3:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ రాష్ట్ర కమిటీలో నూతన నియామకాలు చేపట్టారు. ఇందులో భాగంగా గన్నవరం నియోజకవర్గానికి చెందిన కీలక నాయకుడు కొలుసు మోహన్ యాదవ్ ను పార్టీ "రాష్ట్ర కార్యదర్శి (అనుబంధ విభాగాలు)" గా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసిందిపార్టీ ఆవిర్భావం నుండి క్రమశిక్షణ గల నాయకుడిగా మెలుగుతూ, గన్నవరం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి మోహన్ యాదవ్ చేసిన కృషిని అధిష్టానం గుర్తించింది. ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సమస్యలపై పోరాడటంలో, అనుబంధ విభాగాల సమన్వయంలో ఆయన చూపిన చొరవకు గుర్తింపుగా ఈ రాష్ట్ర స్థాయి పదవిని కేటాయించారు. జగన్ ఆశయ సాధనే లక్ష్యం -- కొలుసు మోహన్ యాదవ్:తన నియామకంపై కొలుసు మోహన్ యాదవ్ స్పందిస్తూ.. తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అనుబంధ విభాగాలైన యువజన, విద్యార్థి, కార్మిక విభాగాలను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. హర్షం వ్యక్తం చేసిన పార్టీ శ్రేణులు:మోహన్ యాదవ్ నియామకం పట్ల కృష్ణా జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. గన్నవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. ఈ నియామకంతో పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొందని, రానున్న రోజుల్లో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాఎండి కుతుబుద్దీన్



ములుగు ఫిబ్రవరి 04;విజన్ ఆంధ్ర ప్రతినిధిజిల్లా కేంద్రంలోని ములుగు మున్సిపాలిటీ కి చెందిన 16వ వార్డ్ కు కౌన్సిలర్ గా మహమ్మద్ కుతుబుద్దీన్ అను నేను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా బరిలో ఉన్నాను. ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి తగిన విధంగా పనిచేసి, వార్డ్‌ను అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని 16వ వార్డ్ మెంబర్ కుతుబుద్దీన్ స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గెలిపించినట్లయితే వారి రుణం తీర్చుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన తెలిపారు. వ్యాపార రంగంలో ఉన్నప్పటికీ ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం తనకు అదృష్టమని పేర్కొన్నారు. వార్డ్‌లో ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో 16వ వార్డ్‌ను మున్సిపాలిటీలోనే ఆదర్శ వార్డుగా నిలబెడతానని కుతుబుద్దీన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు

## ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికలు పారదర్శకంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరగడానికి పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా ఎన్నికల అథారిటీ, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల బాధ్యతల విషయంలో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు జి. లక్ష్మీ బాయి తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మైక్రో అబ్జర్వర్ల బాధ్యతలను వివరిస్తూ జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఇప్పటికే గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో మాత్రమే పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వలను) నియమించడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించాలంటే మైక్రో అబ్జర్వర్ కీలక బాధ్యత నిర్వర్తించాల్సి ఉంటుందని తెలియజేశారు. పోలింగ్ రోజున ఉదయాన్నే 6 గంటల లోపు కేటాయించిన పోలింగ్ కేంద్రాన్ని చేరుకొని ఏర్పాట్లు ఏవిధంగా ఉన్నాయి, పోలింగ్ ఏ విధంగా జరుగుతుంది, ఎన్నికల నియమ నిబంధనలు పకడ్బందీగా అమలు జరుగుతుందా లేదా అనేది నిశితంగా గమనిస్తూ ఏమైనా పొరపాట్లు గమనిస్తే వెంటనే సాధారణ ఎన్నికల పరిశీలకుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎన్నికల




సాధారణ పరిశీలకులు జి. లక్ష్మీ బాయి మాట్లాడుతూ మైక్రో అబ్జర్వర్లు తమ బాధ్యతల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, శిక్షణ సందర్భంగా ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు . పోలింగ్ రోజున చెక్ లిస్ట్ పెట్టుకొని ఎన్నికలు నియమ నిబంధనల ప్రకారం సజావుగా జరుగుతుందా లేదా అనేది నిశితంగా గమనిస్తూ ఎప్పటికప్పుడు తనకు సమాచారం ఇవ్వాలని సిలుచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పోలింగ్ పారదర్శకంగా నిర్వహించేందుకు మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకదంగా ఉంటుందని తెలియజేశారు. మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ రోజున వారి బాధ్యతల పై అంశం వారిగా శిక్షణ ఇచ్చారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్, శిక్షణ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, డిప్యూటీ ఎల్డియం సాయి, మైక్రో అబ్జర్వర్లు పాల్గొన్నారు.

# ఉప్పల్ తాసిల్దార్‌కు వినతి పత్రం సమర్పణ

## నీట్ విద్యార్థులకు సర్టిఫికెట్ల జారీపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి: దేవేందర్ రెడ్డి



ఉప్పల్, ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర):రానున్న నీట్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన సర్టిఫికెట్లను ఎలాంటి అడ్డంకులు లేకుండా జారీ చేయాలని కోరుతూ ఉప్పల్ మండల తాసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ బిజెపి మాజీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, గ్యాప్ సర్టిఫికెట్, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను ప్రత్యేక శ్రద్ధతో, సహకాలంలో జారీ చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ పింఛన్లకు సంబంధించిన ఆసరా, వితంతు పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారులకు కావాల్సిన సర్టిఫికెట్లను వీలైనంత త్వరగా జారీ చేయాలని, అవసరమైతే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి అయినా సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఉప్పల్ మండల తాసిల్దార్ పూల్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ, సమస్యను గమనించి తగు చర్యలు తీసుకుంటామని, అర్హులైన వారికి సర్టిఫికెట్లు త్వరితగతిన జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వర్కల రాజేందర్ గౌడ్, సింగారం కార్తీక్, బోరంపేట మురళీకృష్ణ ముదిరాజ్, ఉప్పు శంకర్ గుప్తా, సిదర్ల జాన్, గోరిగే శ్రీకాంత్, ఈదులకంటి నవీన్ గౌడ్, జన్నీ వెంకటేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

# కనీస సదుపాయాల కల్పనకు కృషి: కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, ఫిబ్రవరి 4, (విజన్ ఆంధ్ర): కనీస సదుపాయాలు కల్పనకు తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ తెలిపారు. బుధవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధి లోని సత్తి రెడ్డినగర్ లో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తల పెట్టిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను ఆయన, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ, వరద నీటి సమస్యలు పరిష్కారానికిబాక్స్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని ఈ పనులు పూర్తి అయితే ఇక ఈ సమస్యలు శాశ్వతంగా దూరమైనట్లే అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసు లు శ్రీనివాస్ రెడ్డి, సాగర్ రెడ్డి, హేమా,దీపికా,సుమతి, అర్చన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మేడారం దేవతల సన్నిధిలో భక్త జనసందోహం

## తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ



ములుగు ఫిబ్రవరి 04విజన్ ఆంధ్ర ప్రతినిధిశ్రీ సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం తో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతున్న తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నెపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

# కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4(విజన్ ఆంధ్ర)కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహరచన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే 49 వార్డుల అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ?ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ?అభివృద్ధియే కాంగ్రెస్ నినాదంమున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలు నుండి ప్రజల్లో కనపడని యం యంఎల్ఏ ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు. ముందు రైతుల రక్తము చెమటతో రూపాయి రూపాయి కూడా వేసి తమ పిల్లల చదువు కోసం భూములు కొంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భూములు అరోరా కాలేజికి ధారా దత్తం చేసింది ఎవరు అది చెప్పండి,కాంగ్రెస్ పార్టీ యం యల్ సి టికెట్ ఇస్తే అమ్ముకుంది ఎవరు ఇవి కరప్షన్ లు కాదా ప్రజలకు దీనిపై సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మళ్లీ ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వాల హయాంలో కామారెడ్డి పట్టణం ఎదుర్కొన్న నిర్లక్ష్యానికి స్వస్తి పలికి, రాబోయే కాలంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో పట్టణ రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇస్తున్న అన్నారు. వార్డుల వారీగా అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయనప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు. ?స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ?క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో పనిచేసి 49 వార్డుల్లోనూ విజయం



సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. కామారెడ్డి పట్టణానికి అభివృద్ధికి సంబంధించి బ్లూ ప్రింట్ రూపంలో మేనిఫెస్టోలో విడుదల చేస్తున్నాం. అంతర్గత రహదారుల విస్తరణ, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ ?నీటి సరఫరా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించడం. ?ఆరోగ్యం విద్య: ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునీకరణ మరియు ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ మోడల్ స్కూల్స్'గా తీర్చిదిద్దడం. ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ) వంటి పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాం. గత పదేళ్లలో పట్టణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు డిసిసిసి జనరల్ సెక్రెటరీలు ఇంద్రకరణ్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, భీమ్ రెడ్డి, రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పట్టణంలోని 49 వార్డులలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీకి

## చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఘన సన్మానం

ఉప్పల్, ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర): ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఆమె ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ,"సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్



ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ పద్దేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

## డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ నాయక్



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల పరిధిలోని,పాఠశాల ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్బి డిఎస్పీ బాలాజీ విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్,ఆత్మకూరు ఎస్సై, జయన్న అమరచింత ఎస్సై, స్వాతిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు



తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అమరచింత ఆత్మకూరు ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్టీ చెక్‌పోస్టును తనిఖీ చేసిన డిఎస్పీ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా ఉండాలని తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, ఆత్మకూరు ఎస్సై, జయన్న,అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 12.72 లీటర్ల మద్యం స్వాధీనం



మల్కాజిగిరి, ఫిబ్రవరి 4, (విజన్ ఆంధ్ర): ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 12.72 లీటర్ల మద్యంనుఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం స్వాధీనం చేసుకుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధారణ ఎన్నికలు-2026 నేపథ్యంలో బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట్ మున్సిపాలిటీలోని రావల్ కోల్ గ్రామంలో ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం తనిఖీ చేపట్టింది. ఇందులో భాగంగా కె.సాయికుమార్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 12.72 లీటర్ల మద్యాన్ని ఎల్లంపేట్ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం, పోలీసు అధికారులు పట్టుకుని సీజ్ చేసారు. విచారణ నిమిత్తం స్థానిక ఎస్సై మన్మధ కొనారికి అప్పగించారు.

# శ్రీ మేడారంలో తిరుగువారం పండుగ

## 5 వేల మంది కార్మికులతో నిరంతరం పారిశుధ్య పనులు



ములుగు ఫిబ్రవరి 04;విజన్ ఆంధ్ర ప్రతినిధిబుధవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర తిరుగువారం పండగ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో కలిసి జాతర చుట్టూ పరిసర ప్రాంతాలను పరిశీలించి నిరంతరం పారిశుధ్య పనులు చేపట్టాలని స్పష్టమైన మేడారం గ్రామాన్ని గ్రామస్తులకు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ బుధవారం మేడారం జాతర తిరువారం పండుగ ఘన నిర్వహించుకోవడం జరిగిందని సుమారు 5 లక్షల మంది భక్తులు వనదేవతలను దర్శించుకున్నారని తెలిపారు.

# ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లా యంత్రాంగం సమకూరుస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరంతర సాధనతో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాల విద్యార్థులు పోటీల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఇక్కడ విద్యార్థుల జిమ్నాస్టిక్స్ సాధనను, పాఠశాలలో వసతులను, సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్ లో యోగ, జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, జూడో వంటి క్రీడల కోసం అవసరమైన పరికరాలను సమకూర్చామని, విద్యార్థులు ఈ సదుపాయాలు వినియోగించుకొని క్రీడారంగంలో మరింత రాణించాలని సూచించారు. విద్యార్థుల రోజువారి ప్రాక్టీస్, ఆహార మెనూ తదితర



విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల జిమ్నాస్టిక్స్ ప్రదర్శనలను తిలకించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

# సీతారాంపల్లిలో 'నేచురల్ ఫార్మింగ్'పై రైతులకు అవగాహన

- పెట్టుబడి లేని వ్యవసాయంతోనే అధిక లాభాలు
- మండల వ్యవసాయ అధికారి మణిదీపిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (విజన్ఆంధ్ర)(గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ ' పథకంపై బుధవారం సీతారాంపల్లి గ్రామంలో రైతులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మణిదీపిక మాట్లాడుతూ, రసాయన రహిత వ్యవసాయమే లక్ష్యంప్రస్తుతం వాడుతున్న రసాయన ఎరువులు, పురుగుమందుల వల్ల



భూసారం దెబ్బతినడమే కాకుండా సాగు ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సిద్ధమైన వనరులతో వ్యవసాయం చేయడం ద్వారా ఆరోగ్యకరమైన దిగుబడులు సాధించవచ్చని వివరించారు. జీవామృతం తయారీ జీవామృతం, ఘనజీవామృతం తయారీ విధానాలను రైతులకు ప్రత్యక్షంగా వివరించారు. దేశీ ఆవుల ప్రాముఖ్యత ప్రకృతి వ్యవసాయంలో దేశీ ఆవుల పేడ, మూత్రం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఖర్చు తగ్గింపు సాగు వ్యయాన్ని తగ్గించుకోవడం ద్వారా రైతులు ఎలా ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చో వివరించారు. భూసార రక్షణ మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర మరియు పర్యావరణ సమతుల్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంజీవ్, గ్రామ సర్పంచ్ సిద్దిరాములు మరియు భారీ సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.

# టీటీపీఏ ఆధ్వర్యంలో దుబాయ్ టూర్

## –టీటీపీఏ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్ రెడ్డి




హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్(టీటీపీఏ) నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన దుబాయ్ టూర్ విజయవంతంగా ముగిసి బుధవారం హైదరాబాద్ చేరుకున్నట్లు టీటీపీఏ రాష్ట్ర అధ్యక్షులు హరినాథ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జ్ఞానం పెంపొందించుకునేందుకు ఇలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగ పడతాయని అన్నారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. ప్రతీ యేటా లాగే నిత్యం పని వత్తిడి నుంచి బయట పడేందుకు 5 రోజుల ఈ టూర్ లో 45 మంది కుటుంబ సభ్యులతో వెళ్లినట్లు తెలిపారు. గతంలో శ్రీలంక, బుటాన్, బాలి తదితర దేశాల్లో టూర్లు నిర్వహించినట్లు తెలిపారు. స్టడీ టూర్లే కాకుండా ఆహ్లాదాన్ని పంచే విహార యాత్రలు ఎంతో ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీపీఏ ఉపాధ్యక్షులు హుస్సేన్ వలీ, కార్యదర్శి బి.రమేష్, కోశాధికారి రామారావు, సంయుక్త కార్యదర్శులు బాగుల శ్రీనివాస్, జి.రమేష్, కార్యవర్గ సభ్యులు ఎజాజ్, కల్చరల్ కమిటీ చైర్మన్ పి.దుర్గా ప్రసాద్, సీనియర్ సభ్యులు టీ.వీ.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ దిశగా తెలంగాణ

## రాష్ట్రంలో 12 లక్షల మందికి డిజిటల్ శిక్షణ



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) ప్రధానమంత్రి గ్రామీణ డిజిటల్ సాక్షరత అభియాన్ (పిఎంజిడిఐఎస్ హెచ్ఏ)కింద తెలంగాణలో ఎంతమందికి డిజిటల్ శిక్షణ అందించారు. మహిళలు-- పురుషుల వారీగా నమోదులు, శిక్షణ పూర్తిచేసిన వారి వివరాలేమిటని ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్‌లో ప్రశ్నించారు.దీనికి కేంద్ర ఐటీ, వాణిజ్య, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. లితెలంగాణలో గణనీయ పెరుగుదలతెలంగాణలో డిజిటల్ అక్షరాస్యత గణనీయంగా పెరిగిందని, రాష్ట్రంలో మొత్తం 14,56,226 మంది నమోదు కాగా, అందులో 12,10,448 మంది విజయవంతంగా డిజిటల్ శిక్షణ పూర్తి చేసినట్లు కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు. 8,90,182 మంది మహిళలు నమోదు కాగా, వారిలో 7,63,651 మంది శిక్షణ పూర్తిచేశారని పేర్కొన్నారు. అదే విధంగా 5,60,022 మంది పురుషులు నమోదు కాగా, 4,46,777 మంది కోర్సు పూర్తి చేశారని చెప్పారు. లిదేశవ్యాప్తంగా 6.39 కోట్ల మందికి ప్రత్యేక శిక్షణఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కంప్యూటర్ అవగాహన, ఆన్‌లైన్ సేవల వినియోగం పెరిగిందని డిజిటల్ లావాదేవీలు, ప్రభుత్వ ఈ–సేవలను స్వయంగా వినియోగించుకునే స్థాయికి లబ్ధిదారులు చేరుకున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం బావుందని, దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 6.39 కోట్ల మందికి డిజిటల్ శిక్షణ అందించామని,గ్రామీణ--పట్టణ డిజిటల్ అంతరాన్ని తగ్గించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోందని ఎంపీ ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో వివరించారు.

# వెదురు ఉత్పత్తులతో అభివృద్ధిని సాధించాలి

## ఎఫ్ డిఓ రామ్మోహన్



జన్నారం, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : వెదురు ఉత్పత్తులతో ఆదివాసీలు అభివృద్ధిని సాధించాల ని జన్నారం అటవీ డివిజనల్ అధికారి రామ్మోహ న్ సూచించారు. జన్నారం మండలం ఇంధనపల్లి గ్రామంలో శిక్షణా పొందిన ఆదివాసులకు అటవీ శాఖ పర్యవేక్షణలో బుధవారం రోజున ఏర్పాటు చే సిన వెదురు ఉ త్పత్తులు, శిక్షణా కేంద్రాన్ని ఎఫ్ డిఓరామ్మోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మారుతున్న సమాజానికి అనుగుణంగా తక్కువ ముడి సరుకుతో ఎక్కువ లాభం వచ్చే కళాకృతులు తయారు చేస్తే మార్కె టింగ్ అవకాశాలు ఉన్నాయని సూచించారు. ఆస క్తితో వెదురు ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని నిర్వహించుకునే వారికి తమ శాఖ సహాయం ఎల్లవేళల ఉం టుందని అన్నారు. అనంతరం ఇంధనపల్లి రేంజ్ అధికారి జి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వెదురు ఉత్పత్తుల కేంద్ర నిర్వహణకు తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని అటవీ రక్షణతో పాటు ఆదివాసీల కు ఉపాధి కల్పించే భాగంలో ఈ లాంటి కార్యక్రమా లు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శిక్షణా కేంద్ర నిర్వహణకు తోడ్పడిన ఈడిఐఐ, హైటికాస్ స్వచ్ఛంద సంస్థలను ఆయన అభినందించారు. అనంతరం రెండు నెలల పాటు నిర్వహించిన వెదు రు ఉత్పత్తుల శిక్షణలో పాల్గొన్న మహిళలకు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడిఐ ఐ ప్రాజెక్టు మేనేజర్ భూక్య దేవేందర్, హైదరాబాద్ టైగర్ కన్జర్వేషన్ సొసైటీ రాష్ట్ర కో ఆర్డినేటర్ బా పురెడ్డి, అర్పిజి సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ రవి కుమార్, ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో గల ప్రహరీ గోడను నిర్మాణాలను తొందరగాపూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించిన జిల్లా కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి 04 ఫిబ్రవరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రహరీ గోడల మరియు అవసరం అయిన పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతిపంచాయతీ రాజ్ఇంజనీరింగ్అధి కారులనుఆదేశించారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయసముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ జిల్లాలోనిఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గూర్చి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్సమీక్షనిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ఆయా గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులుఅంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రైన్ స్టోరేజ్, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్లు నిర్మాణాల పైన సమీక్షించారు. పాఠశాలలో ప్రహరీ గోడల, మరుగుదొడ్ల నిర్మాణం మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈజీఎస్ పనులు పూర్తి చేసి ఆ నిధులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్థలం ఉండి పనులు మొదవలవ్వని వాటిని వెంటనే పనులు



మొదలు పెట్టీ యుద్ధ ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చేసే పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారం పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఈ నెల చివరికల్ల పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పవన్ కుమార్, ఏఈ తదితరులు పాల్గొన్నారు

# 60 ఏళ్లుగా ముత్యంపేటలో 'ఎల్లమ్మ' ఉత్సవ సంబరాలు

## భక్తులతో పోటెత్తిన ఆలయ ప్రాంగణం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 4 (విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ ప్రాంతంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ రేణుకా దేవి ఎల్లమ్మ ఉత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. గత ఆరు దశాబ్దాలుగా (60 ఏళ్లు) నిర్విరామంగా సాగుతున్న ఈ ఉత్సవాలు, ఈ ఏడాది కూడా అదే సంప్రదాయ బద్ధంగా, ఘనంగా జరుగుతున్నాయి.మూడు రోజుల వేడుకలను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 02 నుండి 04 వరకు ఈ వేడుకలను నిర్వహించారు. సోమవారం అమ్మవారి శోభాయమాన ఊరేగింపు. మంగళవారం భక్తిశ్రద్ధలతో మహిళల బోనాల సమర్పణ. బుధవారం ముగింపు వేడుకగా 'చెక్కరతీర్థం' కార్యక్రమం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ మూడు రోజుల పాటు మిద్దె రామాగౌడ్ బృందం చేత చెప్పబడిన రేణుక ఎల్లమ్మ కథా ప్రవచనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వందల సంఖ్యలో భక్తజనం తరలివచ్చారు.కామారెడ్డి నియోజకవర్గంలోనే ఈ జాతరకు ప్రత్యేక గుర్తింపు ఉంది. కేవలం ముత్యంపేట నుండే కాకుండా దోమకొండ, మాచారెడ్డి, కామారెడ్డి, పాల్వంచ, రామారెడ్డి మండలాల నుండి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. మొక్కులు చెల్లించుకుని, అమ్మవారి



కృపాకటాక్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోరికలు తీర్చే శక్తిస్వరూపిణిగా ముత్యంపేట ఎల్లమ్మకు ఈ ప్రాంతంలో గట్టి నమ్మకం ఉంది.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులుఈ ఉత్సవాలను విజయవంతం చేయడంలో గౌడ సంఘం ప్రతినిధులు కీలక పాత్ర పోషించారు. గౌరవ అధ్యక్షులు కేపి రామా గౌడ్, కె. లక్ష్మీనారాయణ గౌడ్, అధ్యక్షులు ఎం. అనిల్ గౌడ్. కార్యవర్గం ఉపాధ్యక్షులు కె. ప్రకాష్ గౌడ్, కార్యదర్శి డి. చంద్ర గౌడ్, కోశాధికారి బి. నరేశ్ గౌడ్.డైరెక్టర్లు కె. శ్రీనివాస్ గౌడ్, ఎ. దేవరాజ్ గౌడ్, ఎ. బాలా గౌడ్, జి. అంజా గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనడంతో ముత్యంపేట గ్రామం భక్తులతో కిక్కిరిసిపోయాయి.

# మున్సిపల్ ఎన్నికల సిబ్బందితో నిర్వహణ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 4 ఫిబ్రవరి మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మరియు కౌంటింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించిన జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కే. హైమవతి. సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 నిర్వహణలో భాగంగా బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో ఎన్నికలు జరగనున్న చేర్యాల, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్– ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీల ఎన్నికల పోలింగ్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ మరియు అదర్ పోలింగ్ సిబ్బందిని రెండవ విడత ర్యాండమైజేషన్ పద్ధతిలో ఆన్లైన్లో కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 122 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 200 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీకి 205 మంది సిబ్బందిని, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 364 మంది సిబ్బందిని కేటాయించారు. వీరితోపాటుగా ప్రతి మున్సిపాలిటీకి 20 శాతం అదనపు (రిజర్వ్) ఎన్నికల పోలింగ్ అధికారులను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఈనెల 7వ తేదీన ఐడిఓసి సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ విధానంపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. అలాగే ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సిబ్బందిని కూడా రాండమైజేషన్ ద్వారా ఈరోజు కేటాయించారు. చేర్యాల మున్సిపాలిటీకి 26 మంది సిబ్బందిని, హుస్నాబాద్ మున్సిపాలిటీకి 26 మంది సిబ్బందిని, దుబ్బాక మున్సిపాలిటీ 26 మంది సిబ్బందిని మరియు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి 40 మంది సిబ్బందిని మరియు వీరితోపాటు 20% అదనపు (రిజర్వ్) సిబ్బందిని ర్యాండమైజేషన్ పద్ధతిలో నియమించారు. ఈ కౌంటింగ్ సిబ్బందికి ఈనెల 9 వ తేదీన ఐడిఓసి సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు పై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియను మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మష్రత్ ఖానం ఆన్లైన్ ద్వారా పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డీఓ జయదేవ్ ఆర్యా, డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల సిబ్బంది మాస్టర్ ట్రైని రామస్వామి, ఎలక్షన్ విభాగం అధికారులు, ఈడియం ఆనంద్ మరియు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

**కార్మికులకు మరణ శాసనమైన 4 లేబర్ కోడ్ ల రద్దుకై పోరాడుదాం,**
**పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కాపాడుకుందాం,**
**ఏఐటియుసి నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి**
**మారేడు శివశంకర్ ,**

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 04 జిల్లా కేంద్రంలోని కా,,లక్ష్మణాచారి భవన్, సిపిఐ జిల్లా కార్యాలయంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రాలను ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ విడుదల చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్డులను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి – జి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడి ధరణి అనునందించడంఉ పసంహరించాలని కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విజ్ఞానానికి తీసుకోవాలని డిమాండ్ చేశారు .10 చంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, బ్యాంకు ఇన్సూరెన్స్, పబ్లిక్ సెక్టర్లలో,



పని చేసే మార్పి వ్యతిరేక విధానం చేయాలని డిమాండ్ చేస్తూ 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గం మొత్తం పాల్గొని జగన్ చేయాలని కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీ సమీకంగా నిర్ణయించాయి, రాష్ట్రంలోని కార్మికులు ఉద్యోగులు, ప్రజలు ప్రజాతంత్ర వాదులు, సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా పాల్గొనాలని కోరుతున్నాము,ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం, బిఓసి జిల్లా సహకార దర్శి, చిన్నపాగ శ్రీనివాసులు, ఏఐటియుసి జిల్లా కోశాధికారి, వి రవీందర్, ఎండి, కుతుబ్దిన్, హమాలి నాయకులు, గొర్ల సత్యం, కొత్త రామస్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

# సాయి జన్ శేఖర్ జన్మదిన వేడుకలు నాచారంలో ఘన సన్మానం

## నాచారం డివిజన్ అభివృద్ధికి పదేళ్ల సేవలు శాంతి సాయిజెన్ శేఖర్‌కు సన్మానం



ఉప్పల్, ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర):నాచారం డివిజన్ కార్పొరేటర్‌గా పదేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల్లో కీలక పాత్ర పోషించిన శాంతి సాయిజెన్ శేఖర్‌ను ఘనంగా సన్మానించారు. గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఏఎన్ఆర్ గార్డెన్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, శాంతి సాయిజెన్ శేఖర్ సేవలు ఆదర్శనీయమని అన్నారు. సాయి జన్ శేఖర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సుమారు 3,000 మంది హాజరై వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభం

## బిజినేపల్లి లో క్యాన్సర్ వ్యాధి పై అవగాహన...

## 2024 బ్యాచ్ మెడికల్ కళాశాల విద్యార్థుల క్షేత్రస్థాయి సందర్శన..



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 04 బిజినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను బుధవారం నాడు నాగర్ కర్నూల్ మెడికల్ కళాశాల 2024 బ్యాచ్ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి,కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ ఉమారాణి ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆసుపత్రికి వచ్చిన రోగులకు బాలింతలకు క్యాన్సర్ వ్యాధిపై కళాశాల విద్యార్థులచే ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక దశలో గుర్తిస్తే చికిత్స సులభమని ఆయన అన్నారు.క్యాన్సర్ వ్యాధి యొక్క లక్షణాలు శరీరంలో అకారణంగా బరువు తగ్గడం,స్వరంలో బొంగురు పోవడం,అకారణంగా మలమూత్రంలో రక్తం పడడం, శరీరంలో నొప్పిలేని గడ్డలు పుట్టుమచ్చలు పెరగడం, సాధారణ మహిళలకు స్తనంలో నొప్పిలేని గడ్డలు,కనతులు ఏర్పడడం,నోటిలో మానని పుండు,ప్రేగులో అల్సర్ వంటి ప్రాథమికలక్షణాలు ఉంటాయని అన్నారు.మెడికల్ కళాశాల విద్యార్థులు ఆస్పత్రిలో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా ప్రభుత్వం సూచించిన విధంగా తప్పనిసరిగా వ్యాధి నిరోధక టీకాలు నవజాత శిశువులకు చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని చిన్నారుల తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రిషిత, డాక్టర్ రోహిత్, హెల్త్ సూపర్వైజర్ కే.గంగ,మెడికో సోషల్ వర్కర్ డి.బాలమ్మ మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్ధిపేట జిల్లా ప్రతినిధి 04 ఫిబ్రవరి జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ గృహాలను మంచి నాణ్యతతో వేగంగా ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు తెలిపారు. బుదవారం దుబ్బాక మండలం బల్వంతపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామంలో 43 ఇండ్లు మంజూరు కాగా 15 మాత్రమే గ్రౌండింగ్ అయ్యాయని అసహనం వ్యక్తం చేశారు. మిగతా లబ్ధిదారులతో మాట్లాడి కట్టుకోడానికి సుముఖంగా లేని వారి నుండి లెటర్ తీసుకుని డిలీట్ చెయ్యాలనీ అధికారులను ఆదేశించారు. పోతుగంటి కనకాలక్ష్మి, కకిపడిగే నాగలక్ష్మి, కొంగరీ ప్రియాంక, గుండెల్లి లావణ్య గృహాలను పరిశీలించారు. త్వరగా నిర్మాణం పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు చెయ్యాలని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇల్లు కట్టుకోవడం అనేది ఒక కళ లాంటిదని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని మీ మీ యొక్క ఇంటి కళను నెరవేర్చుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట ఎంపీడీవో భాస్కరశర్మ, ఎంపీఓ, పంచాయతీ సెక్రటరీ తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 04,(విజన్ ఆంధ్ర)2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11వ తేదీన జరుగనున్న పోలింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మాస్టర్ ట్రైనర్ల ఆధ్వర్యంలో పి.ఓ., ఎ.పి.ఓ. లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపాలిటీ/మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో భాగంగా పోలింగ్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓటర్లకు మించకుండా పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కేటాయించబడిన సిబ్బందికి పోలింగ్ ప్రక్రియలోని ప్రతి అంశం తెలిసి ఉండాలని, ఓటింగ్ కంపార్ట్మెంట్ గోప్యత నిర్వహణ సక్రమంగా చేయాలని తెలిపారు. ఇతరులకు బదులుగా ఓటు వేయడం, ఒకటికి మించి ఓటు వేయడం జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని, పోలింగ్ ముగిశాక తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమాలపై శిక్షణలో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ అధికారులకు కేంద్రాలలో త్రాగునీరు, మూత్రశాలలు, లైటింగ్, ఫ్యాన్ వంటి అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మినహాయింపు కోరినట్లయితే ఆమోదించడం జరుగుతుందని, మిగతా వారికి అత్యవసర ఆరోగ్య పరిస్థితులు, ఇతర ఇబ్బందులు తలెత్తితే తప్ప పోలింగ్ విధులలో మినహాయింపు ఉండదని తెలిపారు. 11వ తేదీన పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, 12 రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నగరపాలక సంస్థ కమిషనర్ అన్వేష్, మాస్టర్ ట్రైనర్ హరిప్రసాద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

## -ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ దీపక్ తివారీ



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కళాశాలలోని తరగతి గదులు, హాస్టల్ వసతులు, మెస్ మరియు ఇతర సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అని రిజిస్టర్లను తనిఖీ చేశారు. హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. మెస్‌లో వండుతున్న ఆహారాన్ని పరిశీలించి, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని అధికారులను ఆదేశించారు. కళాశాల మరియు హాస్టల్ ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఇటీవల నర్సింగ్ కళాశాల నిర్వహణలో కొన్ని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీ ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడమే జిల్లా యంత్రాంగం ప్రధాన ఉద్దేశమని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కానర్ వాధి నివారణకు సమనయతో పని చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిలా పతినిధి(విజన్ ఆధ)జిల్లా:లాలో కానర్ వాధి నివారణకు వైద, ఆరోగ శిశు సక్షేమ శాఖ సమనయతో పని చేయాలని జిలా కలెకర్ కె. హరిత అనారు. బుధవార జిలా కేదలోని సమీకత జిలా కలెకరేట్ భవన సమావేశ మదిరలో పపచ కానర్ నివారణ దినోతవాని పురసరిచుకొని వైద ఆరోగశాఖ ఆధరలో సపూరత అభియాన్ 2.0 లో భాగగా ఏరాటు చేసిన సమీక్ష సమావేశానికి జిలా వైద ఆరోగశాఖ అధికారి సీతారా, జిలా సక్షేమ శాఖ అధికారి ఆడెపు భాసర్, జిలా గిరిజనాభివది అధికారి రమాదేవి, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భారవ్ కుమార్ లతో కలిసి హాజరయారు. ఈ సదరగా జిలా కలెకర్ మాటాడుతూ జిలాలో కానర్ వాధి విసరిచకుడా వైద ఆరోగ శాఖ సిబది, మహిళా శిశు సక్షేమ శాఖ సిబది సమనయతో క్షేతసాయిలో పజలకు అవగాహన కలిచాలని తెలిపారు. కానర్, క్షయ వటి రోగాలను పాథమిక దశలలో గురిచి తగిన చికితలు అదిచినటయితే తొలి దశలోని నిరూలిచవచని తెలిపారు. సయ సహాయక సఘాల సభులు, ఆరోగ కారకరలు, ఆశా కారకరలు, అగనాడి సిబది సమిషిగా కషి చేయాలని తెలిపారు. కానర్ వాధిలో ఎనో రకాలు ఉనాయని, వాధుల పట ఎలాటి భయ ఉడకూడదని, జిలాలో 128 కేసులు ఉనాయని, వాధుల పట పజలకు అవగాహన కలిచాలని తెలిపారు. అనతర కలెకరేట్ భవన సమావేశ మదిరలో సామాజిక నాయ దినోతవాని పురసరిచుకొని ఏరాటు చేసిన కారకమలో పాలొని జిలా అదనపు కలెకర్ (రెవెనూ) డేవిడ్, శిక్షణ ఐ ఎఫ్ ఎస్ అధికారి భారవ్ కుమార్ లతో కలిసి బి. ఆర్. అబేదర్ చితపటానికి పూలమాలవేసి నివాళులు అరిచారు. అధికారులు, సిబదితో కలిసి పతిజ చేశారు. ఈ కారకమాలలో జిలా అధికారులు, సబధిత అధికారులు, ఆరోగ, ఆశ కారకరలు, అగనాడీ సిబది తదితరులు పాలొనారు.

# ముందుగా గుర్తిస్తే కాన్సర్ మరణశాసనం కాదు

## -ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేర్ అవగాహన కార్యక్రమం



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : క్యాన్సర్ అని తెలిసిన క్షణమే జీవితం ఒక్కసారిగా మారి పోతుంది. భయం, అనిశ్చితి, ఎన్నో ప్రశ్నలు మనసును వెంటా డతాయి. అలాంటి పరిస్థితుల్లో ఎవ్వరూ ఒంటరిగా ఉండకూడదన్న నమ్మకంతో, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా కేర్ హాస్పిటల్స్, మలక్‌పేట్ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చాదర్‌ఘాట్ ఎస్‌హెచ్‌వో బ్రహ్మ మురహరి, చాదర్‌ఘాట్ డీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. డా.ఎం.ఏ.సుబూర్ షహీరోస్, సీనియర్ కన్సల్టెంట్, హిమటాలజీ, మెడికల్ ఆంకాలజీ డా.షేక్ సలీమ్, కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డా.రాజేంద్ర ప్రసాద్ భూపతి, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కేర్ హాస్పిటల్స్, మాలక్‌పేట్ డా.శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్‌తో పాటు సీనియర్ వైద్యులు పాల్గొని క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు.

# కెసిఆర్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- కాంగ్రెస్ సర్కార్ మోసాలను ఎండగట్టాలి
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి
- ?ఇబ్రహీంపల్లి వార్డు అభ్యర్థి జాహెద్ ఏర్పాటు చేసిన ప్రచార రథం ప్రారంభించిన చేవెళ్ళ చెల్లెమ్మ



చేవెళ్ళ,ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర):తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ... రేవంత్ సర్కార్ ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించి ఓట్లు అడగాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి దిశానిర్దేశం చేశారు. చేవెళ్ళ మున్సిపల్ పరిధి ఇబ్రహీంపల్లి వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఎండీ జాహెద్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార రథం, ఎన్నికల మ్యానిఫెస్టో ను బృందావన్ కాలనీలో మాజీ మంత్రి సబితారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ముఖ్య నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని, పాలన చేతకాని సీఎం ఉండడంతో రాష్ట్రం వెనుకబడిందని, సీఎంగా కెసిఆర్ ఉన్నప్పుడు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిచిందని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎందుకు ఓటు వేయొద్దో వివరించి.. బీఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించేలా కృత నిశ్చయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గ టిఆర్ఎస్ మాజీ ఇంచార్జ్ దేశమల్ల అంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, ఇబ్రహీం పల్లి మాజీ సర్పంచ్లు ఎన్ను జంగరెడ్డి, దశరథ్, రామగౌడ్, నాయకులు సత్యనారాయణ గౌడ్ ఎల్లయ్య, మొహమ్మద్ దాతర్, నజీర్, మొహమ్మద్ యాసీన్, నయీమ్, సలీమ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ బీమా ప్రాజెక్టు అవసరమైన భూ సేకరణను సకాలంలో పూర్తి చేస్తాం,

## నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




నాగర్‌కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): ఫిబ్రవరి 04 జిల్లా లోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, మండలాల పరిధిలో నిర్మాణంలో ఉన్న రాజీవ్ బీమా ప్రాజెక్టుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియలో భాగంగా మిగిలి ఉన్న 8 హెక్టార్ల భూమిని వెంటనే సేకరించి, ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా త్వరితగతిన అప్పగించేలా జిల్లా యంత్రాంగం తగిన చర్యలు తీసుకుంటోంది అని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం, ఢిల్లీలోని కేబినెట్ సెక్రటేరియట్ నుండి భారత ప్రభుత్వ కార్యదర్శి (సమన్వయం) అధ్యక్షతన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శిరామకృష్ణారావు, వివిధ జిల్లాల కలెక్టర్లతోపీ+ వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల పనుల పురోగతి భూ సేకరణపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నాగర్‌కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, అమరేందర్, తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని కొల్లాపూర్ పెంట్లవెల్లి మండలంలోనిర్మితమవుతున్న రాజీవ్ బీమా ప్రాజెక్టు భూ సేకరణ పురోగతిపై వివరాలను కలెక్టర్ క్యాబినెట్ సెక్రటరీకి వెల్లడించారు. ప్రాజెక్టుకు అవసరమైన 59.04 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా ఇప్పటివరకు 50.39 హెక్టార్ల భూసేకరణ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 8 .04 హెక్టార్ల భూసేకరణ పనులను పూర్తి చేసి వెంటనే ప్రాజెక్టు నిర్మాణ పనులకు అణువుగా ఉండేలా అప్పజెప్పడం జరుగుతుందని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ అమరేందర్, జిల్లా పరిశ్రమల అధికారి బి. సచిన్, డిప్యూటీ కలెక్టర్ భూ సేకరణ అధికారిని అరుణ రెడ్డి, కలెక్టరేట్ భూ సేకరణ విభాగపు సూపరింటెండెంట్ సి .నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# అటవీ భూముల పరిరక్షణకు చట్టపరంగా న్యాయబద్ధమైన చర్యలు

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



కడప,ఫిబ్రవరి 4 :(విజన్ ఆంధ్ర )జిల్లాలో అన్యాక్రాంతం అవుతున్న అటవీ భూములను పరిరక్షించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల సామాజిక అంశాలను పరిగణలోనికి తీసుకుని చట్టపరంగా న్యాయబద్ధమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో ప్రొద్దుటూరు అటవీ రేంజ్ పరిధిలోని రామేశ్వరం పరిధిలో అటవీ భూములను స్వాధీనం చేసుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించే చర్యల ప్రణాళికకు సంబంధించి. జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ తోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలం రామేశ్వరం పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంత అటవీ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నట్లు లోకాయుక్త ద్వారా అందిన నోటీసు ప్రకారం, అటవీ చట్టం 1882 మేరకు అక్రమణలో ఉన్న మొత్తం 1044 ఎకరాల అటవీ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు చేయడం జరుగుతోందన్నారు. అటవీ భూములను కొందరు అన్యాక్రాంతం చేస్తూ. అక్రమకట్టడాలను నిర్మిస్తున్నారని, రెవెన్యూ అధికారులను సైతం కనుగప్పి రిజర్వు ఫారెస్టు పరిధిలోని భూములను సొంతం చేసుకుంటున్నారని కొంతమంది లోకాయుక్తలో ఫైలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా తాత్కాలిక వ్యవసాయ సాగులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నివాసాలే కాకుండా విలసవంతమైన కట్టడాలు, వాణిజ్య పరంగా శాశ్వత కట్టడాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఇప్పటికే ఆక్రమణలు తొలగించాలని.. రెవెన్యూ అధికారులు చాలాసార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో నివాసాలు వుంటున్న కుటుంబాలకు ఎలాంటి నష్టం, ఇబ్బందులు లేకుండా, ఆక్రమణ దారులకు అందరికీ నోటీసులు జారీ చేయడంజరుగుతుందన్నారు. వివాదాస్పద ప్రాంతంలో ఇదివరకే జారీ చేయబడిన పట్టాలను రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కోర్టు వ్యవహారాలతో ముడిపడి ఉన్నాయని, అన్ని రకాల సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతోందన్నారు. చట్టబద్ధంగా న్యాయపరమైన నిర్ణయంతో ప్రణాళికాబద్ధంగా ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ అటవీ భూములను పరిరక్షించి సమాజ శ్రేయస్సును ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ. అటవీ, రెవెన్యూ అధికారుల పరిశీలనలో ప్రకారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ దస్త్రాల ప్రకారం మొత్తం 1,044 ఎకరాల అటవీ భూములునాన్నాయని, అందులో ప్రభుత్వం ఏపీఐఐసి కి కేటాయించడం జరిగిందన్నారు. అయితే.. ఈ మొత్తం రిజర్వుడ్ అటవీ భూముల్లో సుమారు వందల ఎకరాల్లో స్థలాలను స్వాధీనం చేసుకుని, అక్రమ కట్టడాలను నిర్మించుకోవడం, కొందరు పంట పొలాలు ఏర్పాటు చేసుకోగా, ఇంకొందరు ఫామ్ హౌస్లు వంటి శాశ్వత కట్టడాలూ ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. కాగా 219 మంది అక్రమణలో ఉన్న భూమిని పరిరక్షించేందుకు ఫారెస్టు, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. కాగా. ఇలాంటి అటవీ భూముల ఆక్రమణలు ప్రొద్దుటూరు ప్రాంతంలోనే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుడా చోటు చేసుకుంటున్నాయని, ఆటవీ భూముల అన్యాక్రాంతపై ప్రభుత్వ చట్టాలను కఠినతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ప్రొద్దుటూరు తహశీల్దార్ గంగయ్య, ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ అధికారులు, పోలీసు, రెవెన్యూ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వ్యయ పరిశీలకుల తనిఖీకి పూర్తి ఖర్చుల రికార్డులతో హాజరు కావాలి

## -- జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 4 ( విజన్ ఆంధ్ర ప్రతినిధి) : మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించిన ప్రతి రూపాయిని నిబంధనల మేరకు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు లేదా వారి అధికారిక ప్రతినిధులు ఎన్నికల ఖర్చులపై నిర్వహించే పరిశీలనకు మూడుసార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల, గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్, సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, ఆందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం మున్సిపాలిటీలకు సంబంధించిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులనుమొదటి విడత -- ఫిబ్రవరి 5న, రెండవ విడత -- ఫిబ్రవరి 7న, మూడవ విడత ఫిబ్రవరి 9న పరిశీలించడంజరుగుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలన ఆయా తేదీలలో సంబంధిత మున్సిపల్ కార్యాలయాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, బిల్లులు, వోచర్లు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థికి అనుమతించబడిన గరిష్ఠ వ్యయ పరిమితి రూ.1 లక్ష మాత్రమేనని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఖచ్చితంగా తమ ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

# ప్రాజెక్టు అధికారికి సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడి టీచర్లు

మంథని ఫిబ్రవరి 04: తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) మంథని ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొంటారని ప్రాజెక్టు అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.వనజరాని మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, అంగన్వాడి టీచర్లు హెల్పర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 26,000 కనీస వేతనం చెల్లించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ పిఎఫ్ , ఈఎస్ఐ, సౌకర్యాలు చెల్లించాలని జరిగే ఈ సమ్మెలో అంగన్వాడి ఉద్యోగులందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి జి.జ్యోతి నాయకులు బూడిద గణేష్ ,సులోచన,సుష్మా, వసంత ,సరస్వతి,శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# కడప రిమ్స్‌లో ఏసీబీ దాడులు30 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఉద్యోగులు.



కడప, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర) కడప నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్ రిమ్స్ నందు వికలాంగులుగా ధ్రువీకరించే సదరం సర్టిఫికెట్ మంజూరుకు లంచం అడిగిన సదరం వింగ్ సూపర్డెంట్ సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ వెంకటేశులు బాధితులను30వేలు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు ఏసిపి అధికారులను ఆశ్రయించడంతో వారు మాటు వేసి రిమ్స్ అధికారులను పట్టుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఏసిపి అధికారులు మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క అధికారికి లంచం ఇవ్వవలసిన అవసరం లేదని అన్నారు మిమ్మల్ని ఎవరైనా లంచం కోసం వేధిస్తే మాకు సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు తెలిపారు

# ఎన్నికల ప్రచారంలో చట్ట ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తప్పవు

## జిల్లా ఎస్పీ టి. హాశ్రీనివాసరావు




గద్వాల ఫిబ్రవరి 04(విజన్ ఆంధ్ర)జోగులాంబ గద్వాల్ జిల్లాలో మునిసిపల్ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియను పూర్తిగా శాంతియుతంగా, ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం నిర్వహించాలని జిల్లా ఎస్పీ టి. హాశ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో అమలులో ఉన్న మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపులు లేకుండా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయడం, లౌడ్‌స్పీకర్లను నిబంధనలకు విరుద్ధంగా వినియోగించడం నేరమని తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు, కుల, మత, వర్గ విభేదాలు సృష్టించే వ్యాఖ్యలు, తప్పుడు సమాచారం ప్రచారం చేసే వారిపై కేసులు నమోదు చేసి, అరెస్టులు కూడా చేయబడతాయని ఎస్పీ తేల్చిచెప్పారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ బందోబస్తును భారీగా పెంచామని, సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే ఎలాంటి ప్రయత్నాలను సహించబోమని, పరిస్థితిని పూర్తిగా నియంత్రణలో ఉంచుతామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే కల సమయంలో చట్టాన్ని ఉల్లంఘించే వ్యక్తులు, రాజకీయ పార్టీలు లేదా వారి అనుచరులపై ఎటువంటి మినహాయింపులు లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని జిల్లా ప్రజలను ఎస్పీ కోరారు.

# ఘనంగా తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం నిర్వహణ

## -- అడిషనల్ కలెక్టర్ మాధురి

సంగారెడ్డి జిల్లా, ఫిబ్రవరి 4 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విశాలాక్ష్మి, ఇతర జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

మంథని ఫిబ్రవరి 04: మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం వరల్డ్ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చాట్ల పరిషయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో క్యాన్సర్ ఒక మహమ్మారిలా విజృంభిస్తుందని విద్యార్థులందరూ దీని పట్ల సరైన అవగాహన పెంపొందించుకొని క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. జంతు శాస్త్ర అధ్యాపకులు దుర్గం కృష్ణ మాట్లాడుతూ క్యాన్సర్ అనే వ్యాధి అనేది ప్రధానంగా జెనెటిక్ వల్ల గాని లేదా ఆహారపు అలవాట్ల వల్ల గాని వచ్చే అవకాశాలు ఉన్నాయని పొగాకు, గుట్కా ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని తెలిపారు. క్ష్మ , పురుషులలో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ రకాలను వాటి నిర్ధారణ పరీక్షలను గురించి వివరిస్తూ వాటి పట్ల అప్రమత్తతో మెలగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కోఆర్డినేటర్ కృష్ణ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్ , అధ్యాపకులు అమర్నాథ్ , ముకుందం, ఫర్జానా, మానస, శేఖర్, శ్రీధర్, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### 15 ఏళ్లుగా కలిసి పని చేయాలని అనుకుంటున్నాం..

## కథ విన్న వెంటనే ఆశ్చర్యపోయానన్న మహేష్




సూపర్ స్టార్ మహేష్ బాబు-దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'వారణాసి' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి దేశవ్యాప్తంగా చర్చ నడుస్తుండగా, తాజాగా మహేష్ బాబు ఇచ్చిన ఇంటర్వ్యూ మరింత ఆసక్తిని రేకెత్తించింది. సుమారు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమా వచ్చే సంవత్సరం ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. హాలీవుడ్ మార్కెట్‌ను కూడా లక్ష్యంగా పెట్టుకుని ఈ చిత్రాన్ని అంతర్జాతీయ స్థాయిలో విడుదల చేయాలని రాజమౌళి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందిన రాజమౌళి, ఈ సినిమాను మరింత విస్తృత స్థాయిలో తీసుకెళ్లాలని భావిస్తున్నారు. ఇటీవల 'వారణాసి' గ్లింప్స్ విడుదల సమయంలో మహేష్ బాబు, ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్‌లతో కలిసి రాజమౌళి హాలీవుడ్‌లో ప్రత్యేక ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. ఆ ఇంటర్వ్యూల్లో ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. ముఖ్యంగా కథ ఎలా ప్రారంభమైందన్న అంశంపై మహేష్ బాబు చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. మహేష్ బాబు మాట్లాడుతూ, "ఇంతకుముందు రాజమౌళి గారు నాతో ఎప్పుడూ కథ గురించి చర్చించలేదు. దాదాపు 15 ఏళ్లుగా మేమిద్దరం కలిసి పనిచేయాలని అనుకుంటున్నాం. 'ఆర్ఆర్ఆర్' తర్వాత కూడా దాదాపు ఒక సంవత్సరం పాటు ఆయన నుంచి ఎలాంటి స్టోరీ డిస్కషన్ జరగలేదు. ఆ తర్వాత ఒకరోజు తన ఆఫీస్‌కు పిలిచి ఈ కథను నేరేట్ చేశారు. ఆ కథ విన్న వెంటనే నేను ఆశ్చర్యపోయాను" అని తెలిపారు. ఈ సినిమాలో యాక్షన్, అడ్వెంచర్, మైథాలజీ, టైమ్ ట్రావెల్ వంటి విభిన్న అంశాలు మిళితమై ఉంటాయని మహేష్ వెల్లడించారు. "రాజమౌళి గారికి నేను పెద్ద అభిమాని. ఆయన దర్శకత్వంలో ఇలాంటి విభిన్నమైన కథలో నటించడం నాకు చాలా ఆనందంగా ఉంది. సినిమా ప్రాసెస్‌లో నన్ను పూర్తిగా ఇన్‌వాల్వ్ చేయడం మరింత ప్రత్యేకం" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలు సినిమా మీద ఉన్న అంచనాలను మరింత పెంచాయి. అత్యాధునిక టెక్నాలజీ, విజువల్ ఎఫెక్ట్స్, అంతర్జాతీయ స్థాయి నిర్మాణ విలువలతో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మహేష్ బాబు కెరీర్‌లోనే అత్యంత భారీ ప్రాజెక్ట్‌గా నిలుస్తున్న 'వారణాసి' గ్లోబల్ బాక్సాఫీస్‌ను లక్ష్యంగా పెట్టుకుని రూపొందుతుండటంతో, ఈ సినిమా భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.




## జోరు పెంచిన నిహారిక.. ఈసారి అన్నతో సినిమా..



'కమిటీ కుర్రాళ్లు' సినిమా సక్సెస్‌తో మంచి జోరు మీదున్నారు కొణిదెల నిహారిక. ఆ సినిమా పలు విభాగాలలో గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డులను అందుకుంది. ఆ ఉత్సాహంతో మరిన్ని ప్రాజెక్స్ చేయడానికి ఆమె సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా సంగీత్ శోభన్ తో ‹రాకాస› మూవీని నిహారిక నిర్మించింది. అది ఏప్రిల్ 3న విడుదల కాబోతోంది. ఇదిలా ఉంటే... ఇటీవల యదు వంశీ దర్శకత్వంలో ఓ చిత్రాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే! ఇప్పుడామె నుంచి మరో క్రేజీ వార్త బయటకు వచ్చింది. తన సోదరుడు వరుణ్ తేజ్‌తో ఓ సినిమా నిర్మించడానికి రెడీ అయిందని తెలిసింది. ప్రస్తుతం వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' చిత్రంలో నటిస్తున్నారు. మేర్లపాక గాంధీ ఈ చిత్రానికి దర్శకుడు. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ ఏడాది వేసవిలో ఈ చిత్రం విడుదల కానుంది. అయితే ఈ సినిమా తర్వాత వరుణ్ రెండు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారట. అందులో ఒకటి నిహారిక నిర్మించనున్నారని తెలిసింది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానుందని సమాచారం. వరుణ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు చిత్రాల్లో ఒకదానికి అట్లీ దగ్గర అసోసియేట్‌గా పనిచేసిన బాలాజీ దర్శకత్వం వహించనుండగా, స్టోన్ బెంచ్ ప్రొడక్షన్స్ ఈ సినిమాను నిర్మిం చనుంది. ఈ సినిమా షూటింగ్ ఈ ఏడాదిలోనే మొదలుకానుంది. 'టచ్ చేసి చూడు' ఫేమ్ విక్రమ్ సిరికొండతో చర్చల్లో ఉన్న ప్రాజెక్ట్ ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉందని తెలిసింది.

## ట్విన్స్ పుట్టడంతో మెగా ఫ్యామిలీలో డబుల్ సంబరాలు..



మెగా కుటుంబంలో పండగ వాతావరణం నెలకొంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సతీమణి ఉపాసన కవల పిల్లలకు జన్మనివ్వడంతో ఈ ఆనందం రెట్టింపైంది. ఒక మగ బిడ్డ, ఒక ఆడ బిడ్డ జన్మించడంతో మెగా కుటుంబంతో పాటు అభిమానులు కూడా సంతోషంలో మునిగిపోయారు. ఇప్పటికే ఈ దంపతులకు క్లీంకార అనే కుమార్తె ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ట్విన్స్ పుట్టడంతో కుటుంబంలో డబుల్ సంబరాలు నెలకొన్నాయి. ఈ శుభసందర్భాన్ని పురస్కరించుకుని రామ్ చరణ్-ఉపాసన దంపతులు అభిమానులకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చారు.తమపై అపారమైన ప్రేమ చూపిస్తున్న అభిమానుల ఆనందాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక అభిమాని గిఫ్ట్ బాక్స్‌ను ఓపెన్ చేస్తూ షేర్ చేసిన వీడియోలో రెండు రకాల స్వీట్లు ఉండటం కనిపించింది. "రామ్ చరణ్ - ఉపాసనలకు అభినందనలు× అపోలో నుంచి ఈ బహుమతి అందింది" అంటూ క్యాప్షన్ ఇవ్వడంతో ఆ వీడియో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ట్విన్స్ పుట్టిన వెంటనే అభిమానులు అపోలో ఆసుపత్రి వద్దకు భారీగా చేరుకుని సంబరాలు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అభిమానుల ప్రేమకు ప్రతిఫలంగా ఈ స్వీట్ బాక్సులు పంపినట్లు తెలుస్తోంది. ఇక రామ్ చరణ్ సినీ కెరీర్ విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన 'పెద్ది' అనే భారీ చిత్రంలో నటిస్తున్నాడు. ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సనా తెరకెక్కిస్తున్న ఈ విలేజ్ స్పోర్ట్స్ డ్రామాలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కీలక పాత్రలో కనిపించనుండగా, మిర్జాపూర్ వెబ్ సిరీస్ ఫేమ్ దివ్యేందు త్రిపాఠి, జగపతి బాబు, కమెడియన్ సత్య తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'చికిరి' సాంగ్ యూట్యూబ్‌లో మంచి స్పందన రాబట్టగా, త్వరలోనే మరిన్ని అప్డేట్స్ రానున్నాయి. ఒకవైపు కుటుంబంలో ఆనంద క్షణాలు, మరోవైపు కెరీర్‌లో భారీ ప్రాజెక్టులతో రామ్ చరణ్ ఫుల్ బిజీగా ఉన్నాడు.

## 'క' సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చిన నిర్మాత.. 2027లో విడుదల, హీరో మారే అవకాశం!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం కెరీర్‌లో పెద్ద మలుపు తీసుకువచ్చిన చిత్రం 'క' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కిరణ్ అబ్బవరం, నయన్ సారిక జంటగా నటించిన ఈ చిత్రం 2024 దీపావళి సందర్భంగా విడుదలై ప్రేక్షకులను ఆక ట్టుకుంది.కంటెంట్ పరంగాప్రశంసలుఅందుకున్న ఈమూవీ దాదాపు రూ.50 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి కిరణ్ అబ్బవరం కెరీర్‌లో అత్యంత విజయవంతమైన చిత్రంగా నిలిచింది. శ్రీ చక్రాస్ ఎంటర్టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చింతా గోపాల కృష్ణ నిర్మాణంలో, దర్శకులు సుజీత్ - సందీప్ ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సినిమా క్లైమాక్స్‌లోనే సీక్వెల్‌కు హింట్ ఇచ్చిన మేకర్స్, అధికారికంగా రెండో భాగం ఉంటుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ సీక్వెల్‌పై నిర్మాత చింతా గోపాల కృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తాను నిర్మిస్తున్న 'శ్రీ చిదంబరం గారు' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాతో మాట్లాడిన ఆయన, 'క' సీక్వెల్‌పై క్లారిటీ ఇచ్చారు. నిర్మాత వెల్లడించిన వివరాల ప్రకారం 'క' సీక్వెల్ 2027లో విడుదలయ్యే అవకాశముందని, అదే దర్శక ద్వయం ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తారని తెలిపారు. సీక్వెల్‌ను కూడా తానే నిర్మిస్తానని స్పష్టం చేశారు. అయితే హీరో విషయానికి వస్తే దర్శకుల నిర్ణయమే తుది మాట అవుతుందని, అవసరమైతే వేరే హీరోతో కూడా సినిమా చేసే అవకాశం ఉందని చెప్పారు. మొదటి భాగంలో ప్రేక్షకులు ఎక్కువగా కథ, కంటెంట్ గురించే మాట్లాడారని, అదే నమ్మకంతో భారీ బడ్జెట్ పెట్టి సినిమా తీశానని నిర్మాత వివరించారు.

## పద్మ నిజాయితీకి సూపర్ స్టార్ ఫిదా..



సూపర్ స్టార్ రజనీకాంత్ ఒక పారిశుద్ధ్య కార్మికురాలు చేసిన పనికి ఫిదా అయ్యారు. ఆమెను స్వయంగా ఇంటికి పిలిచి మరీ సత్కరించారు. అంతేకాకుండా బంగారు గొలుసు కానుకగా ఇచ్చారు. అసలు ఏం జరిగింది అంటే.. పద్మ అనే మహిళ చెన్నైలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. ఇటీవల ఆమెకు పని చేస్తుండగా రోడ్డుపై 45 తులాల బంగారం దొరికింది. వేరేవారు అయితే దొరికింది మనదే అనుకోని ఇంటికి తీసుకెళ్తారు. కానీ, పద్మ అలా చేయలేదు. వెంటనే పోలీస్ స్టేషన్ కి వెళ్ళి తనకు దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పజెప్పింది. ఆమె నిజాయితీకి పోలీసులు ఆశ్చర్యపోయారు. పద్మను అభినందించారు. ఇక పద్మ చేసిన పనిని ప్రభుత్వం కూడా అభినందించింది. ఆమె నిజాయితీకి మెచ్చి రూ. లక్ష నగదు బహుమతిని కూడా ప్రకటించింది. అంతేకాకుండా భారత తపాలా శాఖ సైతం ఆమెకు అరుదైన గౌరవాన్ని అందించింది. పద్మ ఫోటోతో కూడిన ప్రత్యేక స్టాంపును విడుదల చేసి ఆమె నిజాయితీని మెచ్చుకుంది. ఈ విషయం తెల్సిన రజనీకాంత్.. పద్మను ఇంటికి పిలిచి మరీ సత్కరించారు. పద్మకు శాలువా కప్పి సత్కరించి, ఆమె నిజాయితీకి గౌరవంగా బంగారు గొలుసును కానుకగా ఇచ్చారు. పద్మ చేసిన పని ఎంతో గొప్పదని అభినందించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. రజనీ చేసిన ఈ పనిని ఫ్యాన్స్ అభినందిస్తున్నారు. రజనీకాంత్ సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం జైలర్ 2 సినిమాతో బిజీగా ఉన్నారు. ఇది కాకుండా మరో రెండు సినిమాలకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అందులో కమల్ హాసన్ నిర్మాణంలో ఒకటి. కమల్ హాసన్ తో మల్టీస్టారర్ ఒకటి. ఈ రెండు కూడా త్వరలో సెట్స్ మీదకు వెళ్ళనున్నాయి.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు గెలుపుకు నాంది

**చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తాం**

**వార్డు అభివృద్ధికి కృషి చేస్తాం**

**5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : ప్రజాపాలన ప్రభుత్వం సంక్షేమ పథకాలు గెలుపుకు నాంది అవుతుందని 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బక్క అర్చన యాదగిరి అన్నారు. అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల కొత్రేపల్లి గ్రామానికి చెందిన 5వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి శివారెడ్డి పెట్ లో గడపగడపకు తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తామని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. వార్డు ఓటర్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు.

# ఆద్యంతం ఆసక్తికరం అగ్ లూమినా కార్యక్రమం

## -ఏపీ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : 'అగ్ లూమినా-ప్రతిభను ప్రకాశింపజేస్తూ, గొప్పదనాన్ని చాటుకుంటూ థీమ్ తో హస్తినాపురంలోని జీఎస్ఆర్ కన్వెన్షన్స్ లో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం గ్రాండ్ గా జరిగింది. రెండు రోజుల అగ్ లూమినా సిల్వర్ జూబ్లీ సాంస్కృతిక ఉత్సవం అత్యంత వైభవంగా ముగిసింది. పాతికేళ్ల ప్రయాణం, వేలాది మందికి విద్యా బుద్ధులు నేర్పి వాళ్లను తీర్చిదిద్దిన ప్రస్థానం, ఇదీ హైదరాబాద్ మలక్ పేట్ లోని సెయింట్ జోసెఫ్ స్కూల్ గొప్పదనం అన్నారు. ఈ శుభ తరుణాన్ని పురస్కరించుని, సిల్వర్ జూబ్లీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. విద్యా రంగంలో 25 ఏళ్లుగా సెయింట్ జోసెఫ్ స్కూల్ అందిస్తున్న సేవలను ఈ వేడుకలు ప్రతిబింబించాయని అన్నారు. పాతికేళ్ల పాఠశాల ప్రస్థానాన్ని కళ్ళకు కట్టాయి. 9వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన 'ఏ విజన్ దట్ బికేమ్ ఎ లెగసీ' అనే నృత్యనాటిక విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీఎస్ఈ-25 బోర్డు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ మాజీ ముఖ్య కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డి, ఏపీ, తెలంగాణ ప్రాంతాల ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కమ్ ట్యాక్స్ ఎం.అనిల్ కుమార్ ఐఆర్ఎస్, తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొ.డా.వి.బాలకిష్టా రెడ్డి, ఏపీ ప్రభుత్వ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ, ఐఏఎస్ అధికారి ధాత్రి రెడ్డి, ప్రిన్సిపాల్ యూ.ఏ.సుందరి తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా క్రీడల దిశగా తెలంగాణ సెయిలర్లు ఈశ్వ, లహరి



హైదరాబాద్, ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : సరైన ప్రోత్సాహం, పట్టుదల ఉంటే ఏ స్థాయికైనా ఎదగవచ్చని నిరూపిస్తున్నారు తెలంగాణకు చెందిన ఇద్దరు బాలికలు. నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన సురగాని ఈశ్వ, కొమ్మరవెల్లి లహరి ఇప్పుడు సెయిలింగ్ క్రీడలో అద్భుతాలు సృష్టిస్తూ, 2026 ఆసియా క్రీడల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే దిశగా దూసుకెళు న్నారు. యాదాద్రి-భువనగిరి జిల్లా, మోటకొండూర్ మండల మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల(బాలికలు) విద్యార్థిని సురగాని ఈశ్వ(14) చదువుతోంది. ఏళ్ల లహరి(15) సికింద్రాబాద్లోని ఉద్భవ్ స్కూల్లో చదువుతోంది. ఈ ఇద్దరు క్రీడాకారిణులు తమ మెంటర్, కోచ్ సుహైమ్ షేక్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. ప్రస్తుతం లహరి 'స్కిప్పర్'గా, ఈశ్వ 'క్రూ' గా వ్యవహరిస్తున్నారు. వీరిద్దరూ ఈ ఏడాది జపాన్లోని నగోయాలో జరగనున్న ఆసియా క్రీడల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

# స్వేచ్ఛాయుత వాతావరణం లో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పార్టీలు సహకరించాలి

**కౌంటింగ్ ప్రక్రియ కోసం అభ్యర్థులు 11వ తేదీ లోపు తమ ఏజెంట్ల వివరాలు సమర్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




వనపర్తి ఫిబ్రవరి4( విజన్ ఆంధ్ర ప్రతినిధి) మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ కోసం రాజకీయ పార్టీల అభ్యర్థులు ఏజెంట్లను నియామకం చేసుకొని సకాలంలో వారి వివరాలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ అంశంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ తో పాటు ఎస్పీ సునీత రెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు లక్ష్మి బాయి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు, ఓట్ల కౌంటింగ్ ఫిబ్రవరి 13వ తేదీన చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఎన్నికల పోలింగ్ కోసం అభ్యర్థులు పోలింగ్ కేంద్రానికి ఒక ఏజెంట్ చొప్పున నియామకం చేసుకోవాలని, అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియ కోసం ఒక వార్డుకు ఒక ఏజెంట్ చొప్పున నియామకం చేసుకోవాలని సూచించారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ఏజెంట్ల వివరాలను ఫిబ్రవరి 11వ తేదీ లోపు ఎన్నికల అధికారులకు సమర్పించాలని తెలియజేశారు. కౌంటింగ్ ప్రక్రియను వనపర్తి మున్సిపాలిటీకి సంబంధించి నర్సింగాయపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పెబ్బేరు మున్సిపాలిటీ కి సంబంధించి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో, కొత్తకోట మున్సిపాలిటీకి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ఆత్మకూరుకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, అమరచింతకు సంబంధించి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఇక ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు 8వ తేదీన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అన్ని మున్సిపాలిటీలలోని అయ్యా మున్సిపల్ కార్యాలయాల్లో జరుగుతుందని, కొత్త కోటలో మాత్రమే మండల పరిషత్ కార్యాలయంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో తప్పనిసరిగా లౌడ్ స్పీకర్ల కొరకు పోలీసు శాఖ నుంచి అనుమతి తీసుకోగలరని తెలియజేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల చుట్టూ ఎటువంటి ప్రచార కార్యక్రమాలు చేయడానికి వెళ్లేదని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు వేయం లక్ష కంటే ఎక్కువ మించకూడదని, నిర్దేశించిన వ్యయం దాటితే అనర్హత వేటు పడుతుందని తెలిపారు.బుధవారం నుండి ఓటర్ స్లిప్ పంపిణీ అధికారికంగా చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి ర్యాలీలు బహిరంగ సభల కోసం అనుమతుల విషయంలో ముందస్తుగా ఎవరైతే అధికారులను సంప్రదించడం జరుగుతుందో వారికి మొదటగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏమైనా ర్యాలీలు, బహిరంగ సభలు ఉంటే ముందస్తుగా తెలియజేసి అనుమతులు తీసుకోవాలని తెలిపారు. అనుమతుల విషయంలో ముందస్తుగా వినతి పెట్టుకున్న వారికి మొదటిగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు విషయంలో పక్కాగా అమలు చేస్తున్నామని ఎవరైనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నాయని , చెక్ పోస్టులను కూడా కట్టుదిట్టం చేశామని తెలిపారు. ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహిస్తామని, ఏమైనా ఉల్లంఘనలు ఇబ్బందులు ఉంటే రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఎన్నికల పరిశీలకులు లక్ష్మీబాయి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని సూచించారు. కావలసిన అనుమతులను సకాలంలో తీసుకొని సజావుగా ఎన్నికలు నిర్వహించుకునేలా సహకరించాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీ హామీలు అటకెక్కాయి

**ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదు**

**అబద్ధాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్**

**చేతి వృత్తులను నిర్లక్ష్యం చేసిన రేవంత్**

**కేసిఆర్ పాలన రాష్ట్ర అభివృద్ధి**

**మీడియా సమావేశంలో మాట్లాడిన మాజీ శాసన సభాపతి మధుసూదనాచారి**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 ( విజన్ ఆంధ్ర ) : అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని మాజీ శాసన సభాపతి మధుసూదనాచారి మండిపడ్డారు. ఆరు గ్యారంటీ హామీ పథకాలలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల ఎన్నెపల్లిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వ్యవసాయం దండుగని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని ఆయన గుర్తు చేశారు. అదే వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని స్పష్టం చేశారు. ఏ పార్టీ ఏమి అభివృద్ధి చేసిందో గుర్తించి మీ అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ ఎవరో ఒకరిని దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రస్తుత ఎమ్మెల్యే ఏమి చేశారన్నారు. 15 శాతం బిసిలకు సీట్లు రావల్సి ఉండగా కేవలం 8,9 కేటాయించడం బిసిలు కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేయాలన్నారు. ఉద్యోగస్తులు కేసిఆర్ పాలనకు సిఎం రేవంత్ సర్కార్ కు పోల్చి చూడండి అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఒక్క కాంట్రాక్టర్ దగ్గర ఒక్క రూపాయి తీసుకున్నట్లు రుజువు చేయండి అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టర్ల నుండి 10, 15 శాతం కమీషన్లు తీసుకుంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. కేసిఆర్ కుటుంబ ఉద్యోగాలను ఊటగొట్టండని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ స్పీకర్ కు మాత్రం రెండు ఉద్యోగాలు అవసరం అయ్యాయా అని ఆయన ప్రశ్నించారు. మీడియా సమావేశంలో నూలి శుభప్రద్ పటేల్ నాగేందర్ గౌడ్ దొడ్ల రాం రెడ్డి కోస్నం వేణుగోపాల్ రెడ్డి సుందరి అనిల్దశరథ్ గౌడ్ సుభాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం

**కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నేకంటి సతీష్.**

**ఇందిరమ్మ ఇళ్ల స్లాబ్ నిర్మాణం పనులు ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ ప్రస్తుత సర్పంచ్**





జూలూరుపాడు ఫిబ్రవరి 5 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామంలో ఆరు గ్యారంటీలు అమలు లో బాగంగా ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకం క్రింద మంజూరు అయిన లబ్ధిదారి ఇందిరమ్మ ఇళు నిర్మాణ పనులు జరుగుతున్న ఉదారి రమాదేవి కు ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను ప్రారంభించిన మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్జూలూరుపాడు మండలం కాకర్ల గ్రామానికి చెందిన ఉదారి రమాదేవి కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణంలో భాగంగా ఫిబ్రవరి 4 బుధవారం రోజు స్లాబ్ నిర్మాణాన్ని ప్రారంభించిన కాకర్ల మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నెకంటి సతీష్ కుమార్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల సంక్షేమ పథకాలను తీసుక వచ్చింది.అర్హులైన ప్రతి పేదవాడికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నాయకత్వం ద్వారా ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్యా బుల్లి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు సమ పాలనలో అందుతాయి.అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాచబంటి కోటేశ్వరరావు, జూలూరుపాడు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జిడుగు రాఘవ,జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేరుకుమల్లి నవీన్, పాతర్లపాటి వెంకయ్య,సోబ్బని లాలయ్య,ఎరిదేశి వెంకటేష్ కుంటి గొర్ల నాగరాజు, రాము, చల్ల సాంబశివరావు, దాసోజు బ్రహ్మం చిమట వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, కంపసాటి ముక్తేశ్వరరావు, చిన్న పాపారావు, ఉదారి రాము, శ్రీను, గోపరాజు,గోసు నర్సింహా రావు, పదిమల నర్సింహా రావు గ్రామ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**హెల్మెట్ ధరించి నియమాలు పాటిస్తున్న కానిస్టేబుల్ను అభినందించిన జిల్లా ఎస్పీ డి.జానకి**



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర ట్రాఫిక్ నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని ఎస్పీ డి జానకి అన్నారు.బుధవారంమహబూబ్నగర్ జిల్లా పరిధిలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో భాగంగా, ట్రాఫిక్ నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్ను జిల్లా ఎస్పీ డి.జానకి అభినందించారు.సీసీ కుంట పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పీసీ--257 యాదయ్య విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించి ఇంటికి వెళ్తున్న సమయంలో, జిల్లా ఎస్పీ దేవరకద్ర పోలీస్ స్టేషన్ను సందర్శించి తిరిగి వస్తున్న క్రమంలో మార్గమధ్యంలో ఆయనకు కనిపించారు. హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ వెళ్తున్న కానిస్టేబుల్ను గమనించిన జిల్లా ఎస్పీ వాహనాన్ని ఆపి మరీ ఆయనను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించడం వల్ల ప్రాణరక్షణ జరుగుతుందని తెలిపారు. అలాగే ట్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్ల వల్ల జరిగే నష్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ముఖ్యంగా పోలీస్ సిబ్బంది ముందుగా ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలని, అప్పుడే సమాజంలో రోడ్డు భద్రతపై సానుకూల మార్పు వస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న కానిస్టేబుల్ను గుర్తించి స్వయంగా ఆపి అభినందించడం ద్వారా, రోడ్డు భద్రతపై పోలీస్ శాఖ నిబద్ధతను జిల్లా ఎస్పీ తెలిపారు.

# ఎంఐఎం పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించండి**

**వార్డును ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తాం**

**పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తాం**

**4వ వార్డు ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యిద్ షబ్బీర్ హుస్సేన్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 04 (విజన్ ఆంధ్ర) : 4వ వార్డును ఆదర్శ వార్డుగా అభివృద్ధి చేస్తామని ఎంఐఎం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సయ్యద్ షబ్బీర్ హుస్సేన్ అన్నారు. బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో గల 4వ వార్డుకు చెందిన శివారెడ్డి పెట్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ పతంగి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా పట్టువదలని విక్రమార్కునిలా పని చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. 4వ వార్డు ఓటర్లు పతంగి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వార్డులో ఏ సమస్యలు ఉన్నా నా దృష్టికి తేవాలని ప్రజలకు సూచించారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.జానకి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 4 విజన్ ఆంధ్ర మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి దేవరకద్ర మునిసిపాలిటీ పరిధిలోని దేవరకద్ర పోలీస్ స్టేషన్ను బుధవారం సందర్శించారు. అనంతరం మునిసిపాలిటీ పరిధిలోని పలు సమస్యాత్మక మరియు సున్నితమైన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, శాంతి భద్రతల పరిరక్షణ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటూ భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టంగా అమలు చేయాలని దేవరకద్ర సబ్ ఇన్స్పెక్టర్ నాగన్నకి జిల్లా ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.అలాగే ఓటర్లు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా, స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రశాంతమైన మరియు పారదర్శక వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు పంపిణీ, మద్యం సరఫరా, ఉచిత వస్తువుల పంపకాలు లేదా ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా ఏవైనా చర్యలు జరిగినట్లయితే, వాటిపై తక్షణమే ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.మున్సిపల్ ఎన్నికలు నిష్పక్షపాతంగా, శాంతియుతంగా మరియు సజావుగా జరిగేలా పోలీసు శాఖ తరపున పూర్తి స్థాయి భద్రతా ఏర్పాట్లు కల్పిస్తామని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు.

# ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు

ఖమ్మం అర్బ ఫిబ్రవరి 04 ( విజన్ అంధ్ర) రఘునాథపాలెం మండల కేంద్రం లోని పువ్వాడ నగర్ గ్రామం లోని గ్రామ సర్పంచ్ షేక్ సిద్దిక్ ఆధ్వరం లో ఘనంగా తుమ్మల యుగంధర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్బంగా యుగంధర్ జన్మదినం సందర్బంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ వారికి శుభాకాంక్షలు తెలియచేస్తూ కేక్ కటింగ్ చెయ్యడం జరిగింది. ఈ సందర్బంగా సర్పంచ్ షేక్ సిద్దిక్ మాట్లాడుతూ తన తండ్రి వరసత్వాన్ని పనికి పుచ్చుకుని నిరంతరం ప్రజా సేవ లో నిమగ్నమైన యుగంధర్ నిండు నూరేళ్లు ప్రజా సేవలో ఉండలి అని ఆకాంక్షిస్తూ కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అదురి రాణి, మద్దిరాల శ్రీదేవి, సూరబోయిన రజిత, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.